జాతీయ దినపత్రిక

Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :03 | సంచిక :201 | పేజీలు 8 | వెల : 5 | బుధవారం 02 ఏప్రిల్ 2025










2 లో

## కాకాణికి హైకోర్టులో చుక్కెదురు

మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేమన్న హైకోర్టు



2 లో

## మయన్మార్‌లో కొనసాగుతున్న సహాయక చర్యలు

2,719 మంది మృత్యువాత.. 441 మంది గల్లంతు



2 లో

## సన్నబియ్యం పంపిణీలో తేడారాకుండా చూడాలి

కలెక్టర్లను ఆదేశించిన సిఎస్ శాంతికుమారి

# 'మెగా కృష్ణారెడ్డి' 'కృష్ణ' ఎలా అయ్యారు...!?



ఉదయం న్యూస్

'మెగా కృష్ణారెడ్డి' అంటే తెలుగు రాష్ట్రాల్లో తెలియని వారు లేరేమో..! తెలుగు రాష్ట్రాల్లోనే కాదు..యావత్‌దేశంలో వ్యాపార, అధికార, ఇతర రంగాల్లో ఆయన పేరు మారుమోగిపోతోంది. 'మెగా కృష్ణారెడ్డి'గా ఆయన అందరికీ చిరపరిచితుడు. అయితే..నిన్న 'అమరావతి'లో జరిగిన 'పి4' కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తన పేరును 'కృష్ణ'గా పేర్కొన్నారు. అదేమిటి..ఆయన 'మెగా కృష్ణారెడ్డి' కదా...ఇప్పుడు ఈయనేమిటి..'కృష్ణ' అని చెప్పుకుంటున్నారు. ఒకవైపు ముఖ్యమంత్రి 'చంద్రబాబునాయుడు' ఆయనను 'మెగా కృష్ణారెడ్డి'గా సంభోదిస్తుంటే..ఈయన మాత్రం తనను తాను పరిచయం చేసుకుంటూ 'కృష్ణ' అంటున్నారని అక్కడ ఉన్నవారితోపాటు, టీవీల్లో చూస్తున్నవారు కూడా ఆశ్చర్యపోయారు. ఎందుకు ఆయన సమాజంలో తనకు ఉన్న పేరును చెప్పడానికి ఇష్టపడలేదు...? ఒకవేళ ఆయనను ఆయన కుటుంబసభ్యులు, ఆయన సంస్థల్లో పనిచేసే వారు 'కృష్ణ' అని పిలుస్తారేమో తెలియదు కానీ..ఆయన అందరికీ తెలిసిన పేరు చెప్పకపోవడం వెనుక ఏద్కైనా..విషయం ఉందా..? అనే అనుమానాలు చాలా మందిలో వ్యక్తం అవుతున్నాయి. వాస్తవానికి 'మెగా కృష్ణారెడ్డి' అంటే..దానిలో 'మెగా' అనేది ఆయన సంస్థ పేరు కాగా..'కృష్ణారెడ్డి' అనేది ఆయన పేరు. వాణిజ్య, అధికారవర్గాల్లో 'మెగా కృష్ణారెడ్డి' అంటే తెలుస్తుంది. కానీ..నిన్న 'కృష్ణ' అని ఆయన చెప్పుకోవడం ఎందుకో విడ్డూరంగా అనిపించింది. తన పేరు ఎవరికీ తెలియకుండా ఉండేందుకా..? లేక గతంలో..'వైకాపా'తో కలిసి తిరిగింది..పలు ప్రాజెక్టులు పొందింది ఈయనే..అనే సంగతి అందరికీ తెలుస్తుందన్న సందిగ్ధమా..? ఏమో..? లేక తెలంగాణలో 'కెసిఆర్'తో కలిసి నిర్మించిన 'కాళేశ్వరంప్రాజెక్టు' కథల గురించి తెలుస్తుందన్న భయమా..? లేక 'టిడిపి' కార్యకర్తలు, నాయకులు ఆయనపై విమర్శలు చేస్తారన్న అనుమానామా..? ఏమో తెలియదు కానీ..ఆయన గురించి ఆయన పరిచయం మాత్రం ఆసక్తి కల్గించేదే. పేదలకు సహాయం చేస్తానని ఆయన ప్రకటించడం స్వాగతించవలసిన విషయమే. తనలాగా..మిగతా వారు ఎదగాలని ఆయన కోరుకున్నారు. కానీ..ఆయన ఎదుగుదల ఎలా జరిగింది..? ఆయన ఎదుగుదలలో....ఎవరెరు కీలకపాత్ర పోషించారు. ఒక మధ్యతరగతి కుటుంబం నుంచి లక్షల కోట్ల ఆస్తి ఎలా సంపాదించగలిగారు..? అధికారంలో ఎవరు ఉన్నా..వాళ్లను ఎలా బుట్టలో వేయగలుగుతున్నారు..? ఆయన ఎదిగిన క్రమాన్ని 'పి4'లో పేదలకు తెలియజేస్తే..వాళ్లూ ఆయనను అనుసరిస్తారనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. బద్దశత్రువుల్కైన 'చంద్రబాబు', 'జగన్'లను, 'కెసిఆర్', 'చంద్రబాబు'లను ఎలా తన జేబులో పెట్టుకోగలిగారు..? ఇవన్నీ ఆసక్తిని రేకెత్తించేవే..! ఒకప్పుడు చిన్నచిన్న ప్రాజెక్టులను చేసే 'కృష్ణ' అదే 'మెగా కృష్ణారెడ్డి'గా ఎలా ఎదిగారు...? 'పట్టిసీమ' ప్రాజెక్టులో అవినీతి జరిగిందని, తాము అధికారంలోకి వస్తే...అవినీతి అంతు చూస్తానని 'జగన్' గర్జిస్తే..అదే గర్జించిన పులిని ఈ 'కృష్ణ' ఎలా దారికి తెచ్చుకుని కొత్తగా 'పోలవరం' ప్రాజెక్టును సాధించారు..? అదే విధంగా...'తెలంగాణ'లో 'కాళేశ్వరం ప్రాజెక్టు' పేరుతో లక్షల కోట్లు ఎలా అర్జించారు..అదే సమయంలో..అక్కడ 'రేవంత్‌రెడ్డి'తో సంబంధాలు ఎలా కలుపుకున్నారు...? ఇలా ఒకటేమిటి..? సమస్తం..ఆసక్తికరమే...? పేదలను ఉద్ధరించాలనకుంటున్న 'చంద్రబాబు' ప్రభుత్వం..ఈయన జీవితం గురించి అదే పేదలకు వివరించి, ఆయనకు సహాయం చేసినట్లే చేస్తే..వాళ్లు కూడా లక్షల కోట్లు కూడబెట్టుకుంటారు. అప్పుడు రాష్ట్రంలో ఎవరికీ 'పి4' అవసరమే ఉండదు. ఇదే విధానాన్ని దేశంలో..ఆ మాటకొస్తే ప్రపంచ మొత్తం అనుసరిస్తే..ప్రపంచంలో పేదలు, పేదరికం, ఆకలి, ఆకలిచావులే ఉండవు. దయగల 'ఆంధ్రాప్రభుత్వాధినేతలు' ఈ పనిచేస్తే చాలు.. సంక్షేమపథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు చేయాల్సిన అవసరమే లేదు.



# ఏటిఎం కార్డు సైజులో రేషన్ కార్డు


**అమరావతి:** ఈ ఏడాది మే నుంచి ఏటీఎం కార్డు సైజులో కొత్త రేషన్ కార్డులు జారీ చేయబోతున్నామని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు. ఏప్రిల్ 30వ తేదీతో ఈ కేవైసీ పక్రియ పూర్తి అయిన వెంటనే కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తామని అన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి 44 వేల 394 ప్రభుత్వ పాఠశాలలకు సూపర్ ఫైన్ బియ్యాన్ని మధ్యాహ్న భోజనానికి సరఫరా చేస్తామని మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు. మంగళవారం మంత్రి నాదెండ్ల మనోహర్ సచివాలయంలో మాట్లాడుతూ.. ప్రస్తుతం ఉన్న ఫ్యామిలీ రేషన్ కార్డునే సైజు తగ్గించి అన్ని వివరాలతో జారీ చేయనున్నామని స్పష్టం చేశారు. కొత్త కార్డుల జారీ సమయంలోనే కుటుంబ సభ్యుల జోడింపు, తొలగింపు, స్ప్లిట్ కార్డుల కోసం ఆప్షన్లు ఇస్తామని తెలిపారు. క్యూఆర్ కోడ్ లాంటి భద్రతా ఫీచర్లతో కొత్త రేషన్ కార్డులు జారీ అవుతాయని అన్నారు. గత జగన్ ప్రభుత్వంలా ఎక్కడా వ్యక్తుల బొమ్మలు రేషన్ కార్డుపై ఉండబోవని స్పష్టం చేశారు. ఈ కేవైసీ పూర్తి అయిన తర్వాత ఎంతమందికి కొత్త రేషన్ కార్డులు జారీ చేయాలో స్పష్టత వస్తుందని మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. మంగళవారం నుంచి దీపం 2 రెండో విడత సిలిండర్ బుకింగ్ ప్రారంభమైందని మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు. కొత్తగా 2 లక్షల మంది గ్యాస్ కనెక్షన్లు తీసుకున్నట్లు- చమురు కంపెనీలు తెలిపాయని అన్నారు. ఖరీఫ్ సీజన్‌లో 35 లక్షల మెట్రిక్ టన్నులకు పైగా ధాన్యం కొనుగోలు చేశామని తెలిపారు. రైతుకు ఒక భరోసా ఇస్తూ వారికి 24 గంటల్లోపు వారి ఖాతాల్లో నగదు జమ చేశామని అన్నారు. రూ.8 వేల 279 కోట్లు ధాన్యం కొనుగోలు చెల్లింపులు చేశామని మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు. 5 గోదాముల్లో మధ్యాహ్న భోజన పథకానికి వినియోగించే బియ్యం నిల్వ చేసి ప్యాకింగ్ చేయిస్తున్నామని తెలిపారు. రబీలోనూ ఖరీఫ్ బియ్యం కొనుగోలు కొనసాగుతుందని చెప్పారు. రేషన్ బియ్యం అక్రమ రవాణాపై కఠినంగానే వ్యవహరిస్తున్నామని అన్నారు. పీడీ యాక్టులోనూ రేషన్ బియ్యం స్మగ్లింగ్‌ను చేర్చామని తెలిపారు. గత జగన్ ప్రభుత్వం రూ.1600 కోట్లతో ఎండీయూలు కొనుగోలు చేసి దుర్వినియోగం చేసిందని ఆరోపణలు

చేశారు. ఎండీయూల కొనుగోలు

ఓ పెద్ద కుంభకోణమని షాకింగ్ కామెంట్స్ చేశారు.దీనిపై విచారణ జరుగుతోందని.. త్వరలోనే ఓ నిర్ణయం ప్రకటిస్తామని స్పష్టం చేశారు. త జగన్ ప్రభుత్వంలో ధాన్యం కొనుగోళ్లలో కూడా అవినీతి జరిగిందని మంత్రి నాదెండ్ల మనోహర్ ఆరోపించారు. రైతులు ధాన్యాలను అమ్ముకునేందుకు మిల్లుల వద్ద పడిగాపులు కాయాల్సి వచ్చే పరిస్థితి ఉందని అన్నారు.

# ప్రజలే ముందు.. తరవాతే మిగతా పనులు

> అందుకే నేరుగా పేదలకు పెన్షన్ల పంపిణీ
>
> తెలంగాణ కంటే ఎపిలో పెన్షన్లు ఎక్కువ
>
> గతంలో బటన్ నొక్కిన దానికంటే పెన్షన్ డబ్బులే మిన్న
>
> పదిలక్షల కోట్ల అప్పు వారసత్వంగా వచ్చిపడింది
>
> కొత్తగొల్లపాలెంలో పెన్షన్లను పంపిణీ కార్యక్రమంలో చంద్రబాబు



బాపట్ల: ప్రజలే ముందు.. ఆ తర్వాతే మిగతా పనులు అని స్పష్టం సిఎం చంద్రబాబు నాయుడు చేశారు. గతంలో బటన్ నొక్కామని చెప్పారు.. మీ బటన్లు అన్నీ నా పెన్షన్‌తో సమానం. ప్రజా సేవల పేరుతో పెన్షన్ ఇచ్చే కార్యక్రమం చేపట్టా. ముందుండి నడిపించాలనే క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నా. పెన్షన్లు ఇచ్చేటప్పుడు గౌరవంగా ఇవ్వాలి. ధనిక రాష్ట్రమైన తెలంగాణలో ఏపీ కంటే తక్కువ పెన్షన్లని అని తెలిపారు. మంగళవారం బాపట్ల జిల్లాలో పర్యటించిన సిఎం చినగంజాం మండలం కొత్తగొల్లపాలెంలో పెన్షన్లను పంపిణీ చేశారు. లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పెన్షన్లు అందించిన ముఖ్యమంత్రి.. లబ్ధిదారుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కొత్తగొల్లపాలెం ప్రజావేదిక సభలో చంద్రబాబు మాట్లాడుతూ... ప్రజలే ముందు.. ఆ తర్వాతే మిగతా పనులు అని స్పష్టం చేశారు. పెంచిన పింఛన్లను గత ఏప్రిల్ నుంచే అమలు చేస్తున్నాం. దివ్యాంగులకు రూ.6 వేల పింఛన్లు ఇస్తున్నాం. కోటిన్నర కుటుంబాలకు గానూ 64 లక్షల మందికి పింఛన్లు అందజేస్తున్నాం. కొందరికి సంపాదించే దానికంటే ఎక్కువ ఆదాయం వస్తోంది. పింఛన్ల పంపిణీ కోసం ఏడాదికి రూ.33,100 కోట్లు ఖర్చవుతోంది. ఒకప్పుడు నొక్కిన బటన్లన్నీ నేను ఇచ్చే పింఛన్లతో సమానం. పింఛన్ల రూపంలో నెలకు రూ.2,722 కోట్లు ఖర్చు చేస్తున్నాం. గతంలో ఒక నెల పింఛన్ తీసుకోకపోతే ఆ డబ్బు వచ్చే పరిస్థితి లేదు. ఒక నెల తీసుకోకపోతే.. రెండు లేదా మూడో నెల తీసుకునే అవకాశం ఇచ్చాం. రెండు నెలలు పింఛన్లు తీసుకోని వారు 93,300 మంది ఉన్నారు. మిగుల్బు కోవాలంటే నెలకు రూ.76 కోట్లు ప్రభుత్వానికి మిగులుతుంది. పేదలకు అండగా నిలవాలనే ఉద్దేశంతో అదనంగా రూ.76 కోట్లు ఇస్తున్నాం. పేదరికం లేని సమాజం కోసం ప్రతి ఒక్కరూ కఋషి చేయాలని సిఎం వివరించారు. కొత్తగొల్లపాలెం టీడీపీకి కంచుకోట అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. మళ్లీ అమరావతిని గాడిన పెట్టామని తెలిపారు. అక్కడ పనులు

మిగతా 2లో

# స్థానిక సంస్థల ప్రతినిధులతోనేడు జగన్ భేటీ

## రాజకీయంగా గట్టిగా నిలబడ్డ వారికి అభినందన



**అమరావతి:** ఆంధ్రప్రదేశ్‌లో జడ్పీలు, ఎంపీపీలు, మున్సిపల్ కార్పొరేషన్లు.. ఇలా పలు చోట్ల అవిశ్వాస తీర్మానాలు పెట్టడం.. అందులో మెజార్టీ సాధించిన వారు విజయం సాధించారు.. అయితే, కూటమి ప్రభుత్వం కేసులు, వేధింపులు, ప్రలోభాలతో కొన్నింటిని కైవసం చేసుకుందని వైసీపీ నేతలు విమర్శిస్తు న్నారు.. అయితే, అధికార కూటమి పార్టీల వేధింపులను తట్టుకుని నిలబడిన ప్రజాప్రతినిధులతో మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సమావేశం కాబోతున్నారు. బుధవారం తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో.. వైసీపీకి చెందిన స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులతో జగన్ ప్రత్యేకంగా భేటీకాబోతున్నారు.. రాష్ట్రంలో ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో పార్టీ తరపున గట్టిగా నిలబడిన ప్రజా ప్రతినిధులను ఈ సందర్భంగా అభినందించనున్నారు వైఎస్ జగన్.. కేసులు పెట్టి వేధించినా.. ఇబ్బందులను గట్టిగా ఎదుర్కొని.. పార్టీ కోసం నిలబడి పోరాడిన వారి అంకితభావాన్ని గుర్తిస్తూ ఈ సమావేశం నిర్వహించాలని వైఎస్ జగన్ నిర్ణయించారు.. ఈ సమావేశానికి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ, పశ్చిమ గోదావరి, ఎన్టీఆర్, బాపట్ల జిల్లాలకు చెందిన 8 నియోజకవర్గాల్లోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ, జడ్పీటీసీ సభ్యులు, పార్టీ మండల అధ్యక్షులతో పాటు-, కో-ఆప్షన్ సభ్యులు హాజరుకావాలని ఇప్పటికే సమాచారం అందించారు.. ఈ సమావేశంలో భవిష్యత్ కార్యాచరణపైనా దిశా నిర్దేశం చేయనున్నారు

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం

# కాంగ్రెస్ పాలనలో రైతుల కళ్లల్లో నీళ్లు

అన్నారు. పార్టీ బహిరంగ సభకు ప్రజలు స్వచ్ఛందంగా తరలివస్తారని చెప్పారు. ఉమ్మడి వరంగల్ జిల్లా పార్టీ నేతలతో కేసీఆర్ మంగళవారం సమావేశమయ్యారు. బుధవారం మధ్యాహ్నం ఒంటి గంటకు ఎల్కతుర్తిలో బహిరంగ సభకు భూమిపూజ చేయనున్నట్లు కేసీఆర్ వెల్లడించారు. సభకు వచ్చే జనానికి అనుగుణంగా విస్తృత ఏర్పాట్లు- చేయాలని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశర చేశారు. కాంగ్రెస్ పాలన వింతంగా ఉందని కేసీఆర్ వ్యాఖ్యానించారు. మార్పు కోరుకున్న రైతుల కళ్లల్లో కన్నీళ్లే మిగిలాయన్నారు. రైతులకు ఈ దుస్థితి వస్తుందని కలలో కూడా తాను ఊహించలేదని చెప్పారు. ప్రభుత్వ చర్యలతో రైతులు, వివిధ వర్గాల ప్రజలు మనోధైర్యం కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

# కాకాణికి హైకోర్టులో చుక్కెదురు

అమరావతి:తెల్ల రాయి అక్రమ రవాణాకు సహకరిస్తున్నారని మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డిపై నమోదు చేసిన కేసులో తొందరపాటు చర్యలు చేపట్టకుండా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేమని ఏపీ హైకోర్టు తేల్చి చెప్పింది.. ఈ కేసులో కాకాణి ఏ 4గా ఉన్నారు.. పోలీసులు రెండుసార్లు నోటీసులు ఇచ్చినా.. కాకాణి సహకరించటం లేదని ప్రభుత్వం.. హైకోర్టుకి తెలియజేసింది.. ఆయనపై ఎస్సీ, ఎస్టీ కేసు కూడా నమోదు చేసినట్టు- కోర్టులో మెమో ఫైల్ చేసింది.. అయితే, హైదరాబాద్ లో ఉన్న కారణంగా పోలీసు విచారణకు హాజరు కాలేకపోయారని కాకాణి తరపున న్యాయవాది కోర్టుకు తెలిపారు.. పూర్తి వివరాలు సమర్పించాలని పోలీసులను ఆదేశించిన న్యాయస్థానం.. తదుపరి విచారణ గురువారానికి వాయిదా వేసింది.. అయితే, పోలీసులు రెండో నోటీసులు జారీ చేసిన.. వరుసగా రెండో రోజూ కూడా పోలీసు విచారణకు డుమ్మా కొట్టిన మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి.. ముందస్తు బెయిల్ కోసం.. మరోవైపు.. కేసు క్వాష్ చేయాలంటూ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా.. కాకాణిపై తొందరు పాటు- చర్యలు తీసుకోకుండా మధ్యంతర ఆదేశాలు ఇవ్వలేమని హైకోర్టు పేర్కొంది.. పొదులుకూరు పోలిసులు నమోదు చేసిన కేసులో ముందస్తు బెయిల్, క్వాష్ పిటిషన్లు దాఖలు చేయగా.. విచారణ జరిపి తొందరపాటు చర్యలు తీసుకోకుండా మధ్యంతర ఆదేశాలు ఇవ్వలేమని స్పష్టం చేసిన న్యాయస్థానం.. వివరాలు సమర్పించాలని పోలీసులకి ఆదేశాలు జారీ చేస్తూ.. తదుపరి విచారణ ఎల్లుండికి వాయిదా వేసింది.

## పేదల ఆత్మగౌరవం పెంచేలా సన్నబియ్యం పంపిణీ

నల్లగొండ: పేద ప్రజల ఆహార భద్రతను మెరుగుపరిచేందుకు సన్న బియ్యం పంపిణీ సాహసోపేత నిర్ణయమని తెలంగాణ మునిసిపల్ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. నల్లగొండ జిల్లాలో మీడియాతో మాట్లాడిన ఆయన, ఈ పథకం వల్ల పేదల ఆత్మగౌరవం పెరుగుతుందని పేర్కొన్నారు. పేదలకు మెరుగైన ఆహారం అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం వ్యూహాత్మకంగా వ్యవహరించిందని ఆయన వివరించారు. గత ప్రభుత్వాలు రేషన్ కార్డుల పంపిణీ విషయంలో పూర్తిగా విఫలమయ్యాయి. రేషన్ షాపులను నిర్వీర్యం చేయడంతోపాటు-, పేదలకు నాణ్యమైన ఆహారం అందించడంలో విఫలమయ్యాయని వ్యాఖ్యానించారు. తెలంగాణ ప్రభుత్వం తాజాగా తీసుకున్న ఈ నిర్ణయం పేదలకు లబ్ధి చేకూర్చే గొప్ప అడుగు అని తెలిపారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ నేత బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ప్రధాని నరేంద్ర మోదీ ఫోటో రేషన్ బస్తాలపై ఉండాలన్న బండి సంజయ్ వ్యాఖ్యలపై స్పందించిన ఆయన, 'ఈ దేశానికి ఆదాయ వనరు రాష్ట్రాలే. రాష్ట్రాల ఆదాయమే కేంద్రానికి ఆదాయం. ఆర్థిక వ్యవస్థ రాష్ట్రాల పన్నుల మీద ఆధారపడి ఉందని స్పష్టం చేశారు. ఫోటోలు పెట్టాల్సి వస్తే, రాష్ట్ర ముఖ్యమంత్రుల ఫోటోలు చాలా చోట్ల పెట్టాల్సి ఉంటుందని కేంద్ర ప్రభుత్వం వైఖరిపై విమర్శలు గుప్పించారు. తెలంగాణ ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని

దృష్టిలో పెట్టుకుని పని చేస్తోందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. సన్న బియ్యం పంపిణీని విజయవంతంగా అమలు చేసేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని తెలిపారు. పేదలకు నాణ్యమైన ఆహారం అందించడం, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని ఆయన పేర్కొన్నారు. సామాన్య ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రతి విషయంలో అంకితభావంతో పనిచేస్తోంది. పేదల హక్కులను కాపాడేందుకు, వారి జీవన ప్రమాణాలను మెరుగు పరచేందుకు ప్రభుత్వ చర్యలు కొనసాగుతాయని మంత్రి హామీ ఇచ్చారు.

# మయన్మార్‌లో కొనసాగుతున్న సహాయక చర్యలు

**న్యూఢిల్లీ:** మయన్మార్ భూకంప మృతుల సంఖ్య అంతకంతకూపెరుగుతోంది. శుక్రవారం భూకంపం సంభవించిన ప్రాంతంలో రెస్క్యూ ఆపరేషన్ ముమ్మరంగా సాగుతోంది. శిథిలాలను తొలగించినా కొద్దీ మృతదేహాలు బయటపడుతున్నాయి. ఇప్పటివరకు 2,719 మంది మృతదేహాలను వెలికితీశారు. స్థానిక మీడియా తాజాగా ఈ విషయాన్ని వెల్లడించింది. మృతుల్లో 5 ఏళ్లలోపు చిన్నారులు 50 మంది ఉన్నారని తెలిపింది. మరో 4,521 మంది గాయపడ్డారని, ఇంకో 441 మంది ఆచూకీ లభ్యం కావాల్సి ఉందని పేర్కొంది. ఇప్పటికే సైనిక పాలన, అంతర్యుద్ధాలతో మగ్గిపోతున్న మయన్మార్‌పై గత శుక్రవానం సంభవించిన భూకంపం తీవ్ర ప్రభావాన్ని చూపించింది. భారీగా ప్రాణ, ఆస్తి నష్టానికి కారణమైంది. కొన్ని ప్రభావిత ప్రాంతాలకు సహాయక బృందాలు చేరుకోవడం కూడా కష్టంగా ఉంది. దాంతో శిథిలాల కింద చిక్కుకున్న వారిని బయటికి తీసుకురావడం ఆలస్యమవుతోంది. మాండలే వీధుల్లో మృతదేహాలు కుళ్లిపోతుండటంతో దుర్గంధం వెలువడుతోంది. మండుటెండలో ఉత్త చేతులతో, చిన్నచిన్న పారలతో శిథిలాలను తొలగిస్తూ ఎవరైనా ప్రాణాలతో ఉన్నారేమో తెలుసుకునేందుకు స్థానిక ప్రజలు ప్రయత్నిస్తు న్నారు. మాండలే ప్రాంతంలోనే ఓ ప్రీస్కూల్ కూలిపోవడంతో 50 మంది చిన్నారులు, ఇద్దరు టీ-చర్లు చనిపోయారని ఐరాస సిబ్బంది వెల్లడించారు. వివిధ దేశాల నుంచి వస్తోన్న సహాయక బృందాలు భూకంప ప్రాంతాలకు వెళ్లేందుకు ఆయా చోట్ల ప్రభుత్వ, తిరుగుబాటు- దళాల మధ్య జరుగుతోన్న ఘర్షణలు అవరోధంగా మారాయి. ఈ పరిణామాల మధ్య మృతుల సంఖ్య ఎంతకు చేరుతుందోనన్న ఆందోళన వ్యక్తమవుతోంది. ప్రభావిత ప్రాంతాల్లో ఆహారం, నీరు, షెల్టర్ తక్షణమే అందాల్సిన పరిస్థితులు నెలకొన్నాయని సహాయక చర్యల్లో పాల్గొంటు-న్న బృందాలు పిలుపునిస్తున్నాయి.

# నేడు వక్ఫ్ బిల్లుపై సమగ్ర చర్చ

**న్యూఢిల్లీ:** నేడు వక్ఫ్ బిల్లుపై సమగ్ర చర్చ జరుగనున్న నేపథ్యంలో నిర్వహించిన బిఎసి సమావేశం నుంచి కాంగ్రెస్ వాకౌట్ చేసింది. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా బావిస్తున్న వక్ఫ్ సవరణ బిల్లు బుధవారంనాడు పార్లమెంటు- ముందుకు రాబోతున్న తరుణంలో.. బిజెపి తన ఎంపిలకు విప్ జారీచేసింది. ఈ బిల్లుకు ప్రస్తుత పార్లమెంటు సమావేశాల్లోనే ఉభయ సభల ఆమోదం లభించేలా చూసేందుకు అధికార పార్టీ పట్టుదలగా ఉంది. పలు కారణాలతో విపక్షాలు విభేదిస్తున్న క్రమంలో బిల్లును ఈనెల 2న లోక్‌సభలో ప్రవేశపెడుతున్నట్టు ప్రభుత్వం ప్రకటించింది. స్పీకర్ దీనిపై చర్చకు 8 గంటలు కేటాయించాలని నిర్ణయించారు. అనంతరం ఓటింగ్ ఉంటుంది. ఈ నేపథ్యంలో తమ ఎంపీలకు బీజేపీ మూడులైన్ల విప్ జారీ చేసింది. ఎంపీలంతా బుధవారంనాడు తప్పనిసరిగా సభకు హాజరుకావాలని, రోజంతా ఉండాలని, ప్రభుత్వ వైఖరికి బాసటగా నిలడాలని పార్టీ ఎంపీలను బీజేపీ కోరింది. కాగా, వక్ఫ్ బిల్లుపై చర్చా సమయం, పార్టీలకు సంఖ్యాబలం ఆధారంగా సమయం కేటాయింపుపై చర్చించేందుకు బీఏసీ సమావేశానికి బీజేపీ మంగళవారంనాడు పిలుపునిచ్చారు. బిల్లుపై చర్చకు 8 గంటలు కేటాయించాలని బీఏసీలో నిర్ణయించారు. అయితే 12 గంటల సేపు చర్చించాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. దీనిపై తీవ్ర వాగ్వాదం చోటుచేసుకోవడంతో సమావేశం నుంచి విపక్షాలు వాకౌట్ చేశాయి. వక్ఫ్ సవరణ బిల్లు-2024ను బుధవారంనాడు ప్రశ్నోత్తరాల సమయం అనంతరం లోక్‌సభలో ప్రవేశపెడతారని, దీనిపై 8 గంటలసేపు చర్చ జరపాలని బీఏసీ సమావేశం నిర్ణయించిందని, అవసరాన్ని బట్టి సమయం పొడిగించే వీలుందని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. సభలో చర్చను తాము కోరుకుంటున్నామని, ప్రతి రాజకీయ పార్టీకి తమ అభిప్రాయాన్ని చెప్పే హక్కు ఉంటుందని, సవరణ బిల్లుపై ఏ పార్టీ ఎలాంటి వైఖరి తీసుకుందో ప్రజలు కూడా తెలుసుకోవాలని అనుకుంటారని చెప్పారు.

# సన్నబియ్యం పంపిణీలో తేడారాకుండా చూడాలి

**కలెక్టర్లను ఆదేశించిన సిఎస్ శాంతికుమారి**

హైదరాబాద్: సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని అన్ని మండల కేంద్రాల్లో నిర్వహించేందుకు మంత్రులు, స్థానిక ఎమ్మెల్యేలతో చర్చించి కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్లను సీఎస్ శాంతికుమారి ఆదేశించారు. సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించాలని, అందుకు తగిన విధంగా స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొని విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మంగళవారం కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పౌరసరఫరాల శాఖ అధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని సమీక్షించారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ఉగాది రోజున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు.

ఇప్పటికే యాభై శాతానికి పైగా సన్నబియ్యం చౌక ధరల దుకాణాలకు వచ్చాయని, మిగిలిన స్టాక్‌ను రెండు రోజుల్లో పంపిణీ చేస్తామని ఆమె తెలిపారు. బియ్యం నాణ్యత, పరిమాణానికి సంబంధించి ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూడాలని కలెక్టర్లకు సూచించారు.



# ప్రజలే ముందు.. తరవాతే మిగతా పనులు

వేగంగా జరుగుతున్నాయన్నారు. విశాఖ స్టీల్ కూడా గాడిలో పడిందన్నారు. విశాఖ ఉక్కుకు రూ.11 వేల కోట్లు నిధులు తెచ్చామన్నారు. విశాఖకు రైల్వే జోన్ కూడా వచ్చిందన్నారు. ఈనెలలోనే డీఎస్సీ పూర్తి చేసి జూన్‌లోగా టీచర్ల నియామకాలు చేపడతామన్నారు. ఉద్యోగులు ప్రజా సేవలో బాగా పని చేస్తున్నారని అన్నారు. తాను ఏం సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్నానని విమర్శించే వాళ్ళు కళ్లు తెరిచి చూడాలని అన్నారు. 2027కి పోలవరం పూర్తి చేసి నదులు అనుసంధానం చేస్తామని సీఎం స్పష్టం చేశారు. 2029కి ఏపీలో జీరో పావర్టీ చూడాలనేది తన లక్ష్యమన్నారు. వారసత్వంగా అప్పు వచ్చిందని.. రూ.10 లక్షల కోట్లు అప్పు ఉందని వెల్లడించారు. సంక్షేమం, అభివృద్ధి సమానంగా చేస్తానన్నారు. తల్లికి వందనం మేలో ఇస్తామని ప్రకటించారు. ఎందరు పిల్లలు ఉంటే.. అంతమందికి తల్లికి వందనం ఇస్తామన్నారు. నాలుగు నెలలకు ఒకసారి ఉచితంగా గ్యాస్ సిలిండర్ ఇస్తామన్నారు. రైతుల పంటలకు గిట్టు-బాటు- ధర ఇస్తామని చెప్పారు. మే, జూన్‌లో వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు రూ.20 వేలు ఇస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరికి పని కల్పిస్తామని చెప్పారు. వ్యవసాయంలో మోడరైజేషన్ తీసుకువస్తామన్నారు. రాష్ట్ర ప్రజల కోసం డబ్బు సంపాదిస్తానని చెప్పారు.

అంబేద్కర్ షెడ్యూల్ కులంలో పుట్టిన 12వ సంతానమని.. లండన్‌లో అంబేద్కర్ చదువుకోడానికి బరోడా రాజు సాయం చేశారన్నారు. అంబేద్కర్ రాజ్యాంగం రాసే స్థాయికి ఎదిగారన్నారు. అబ్దుల్ కలామ్‌కు అయ్యర్ అనే వ్యక్తి ఆపన్న హస్తం అందించారని చెప్పుకొచ్చారు. కలాం చరిత్రలో నిలిచిపోయారన్నారు. డ్వాక్రా సంఘాలకు పొదుపు నేర్పించారని.. ఇప్పుడు వారి వద్ద రూ.35 వేల కోట్లు పొదుపు డబ్బులు ఉన్నాయని తెలిపారు. సెల్‌ఫోన్ నిత్యావసర వస్తువుగా మారిందన్నారు. గతంలో తాను సెల్‌ఫోన్ గురించి చెబితే అందరూ నవ్వారన్నారు. పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు ఇస్తామన్నారు. ఐదేళ్లలో ఇళ్లులేని అందరికీ ఇళ్లు కట్టిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు.

అధికారంలోకి వచ్చాక చాలా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాం. రాజధాని అమరావతిని గాడిలో పెట్టాం. అక్కడ పనులు చురుగ్గా కొనసాగుతున్నాయి. రాజధాని అభివృద్ధి చెందితే ఆదాయం వస్తుంది. దాని ద్వారా మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు అందించేందుకు అవకాశం కలుగుతుంది. మూడు నాలుగేళ్లలో మళ్లీ అమరావతికి పూర్వ వైభవం తీసుకొచ్చే బాధ్యతను ఈ ప్రభుత్వం తీసుకుంటుందన్నారు.. రాష్ట్రవ్యాప్తంగా రోడ్ల మరమ్మతుల చేపట్టాం. మిగిలిన చోట కూడా పూర్తిచేస్తాం అని చంద్రబాబు అన్నారు.

## నేడు పార్లమెంట్ ముందుకు వక్ఫ్ బిల్లు

న్యూఢిల్లీ: దేశ వ్యాప్తంగా చర్చంతా వక్ఫ్ బిల్లుపై జరుగుతున్న వేళ బుధవారం పార్లమెంట్ ముందుకు ఈ బిల్లు రానుంది. ఎన్‌డిఎకు ఉన్న బలం దృష్ట్యా ఈ బిల్లు ఆమోదం పొందుతుందని అంచనా వేస్తున్నారు. బిల్లు రానున్న క్రమంలో ఎన్‌డిఎ ఎంపిలంతా తప్పకుండా పార్లమెంట్‌కు హాజరు కావాలని ఆదేశాలు వెళ్లాయి. ఓ వర్గం ఈ బిల్లును వ్యతిరేకిస్తుండగా కేంద్ర ప్రభుత్వం మాత్రం ఇది ఎవరికి వ్యతిరేకం కాదని, అందరికీ సమన్యాయం చేసేందుకే వక్ఫ్ చట్టంలో మార్పులు తీసుకొస్తున్నామని చెబుతోంది. ఇప్పటికే గత ఏడాది ఈ బిల్లును లోక్‌సభ ముందుకు కేందప్రభుత్వం తీసుకొచ్చింది. దీనిపై సమగ్రంగా చర్చ జరగాలని మిగతా రాజకీయ పార్టీలు కోరడంతో చివరకు జాయింట్ పార్లమెంటరీ కమిటీకి ఈ బిల్లును లోక్‌సభ నివేదించింది. జేపీసీ వివిధ పార్టీలతో చర్చల అనంతరం

నివేదికను ప్రభుత్వానికి సమర్పించగా ఏప్రియల్ 2వ తేదీన కేంద్రం మరోసారి లోక్‌సభ ముందుకు వక్ఫ్ బిల్లును ఆమోదం కోసం ప్రవేశపెట్టనుంది. ఈ బిల్లును ఆమోదింపచేసుకోవడం ప్రభుత్వానికి సవాలుగా మారింది. ప్రభుత్వం ప్రతిపాదించిన వక్ఫ్ చట్టంలో సవరణలను ఆమోదింపజేసుకోవడం కేంద్రంలోని ఎన్డీయే సర్కార్ తీవ్ర కృషి చేస్తోంది. బుధవారం బిల్లు పార్లమెంట్ ముందుకు రాబోతున్న క్రమంలో ప్రభుత్వం దీనిని పాస్ చేయించుకునేందుకు సిద్దంగా ఉంది. కేందప్రభుత్వం 2024లో వక్ఫ్ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టింది. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు ఈ బిల్లను ప్రవేశపెట్టగా ప్రతిపక్షాల తీవ్ర నిరసనల నేపథ్యంలో జేపీసీకి పంపేందుకు ప్రభుత్వం ఓకే చెప్పింది.

# వెన్నాడిన అమెరికా టారిఫ్ భయాలు

న్యూఢిల్లీ: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మంగళవారం భారీ నష్టాలతో ముగిశాయి. అమెరికా టారిఫ్‌లు భయాలు మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీశాయి. ముఖ్యంగా ఐటీ, బ్యాంకింగ్ షేర్లలో అమ్మకాల ఒత్తిడితో సూచీలు భారీగా నష్టపోయాయి. ఇంట్రాడేలో బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ సెన్సెక్స్ ఏకంగా 1400 పాయింట్లకు పైగా క్షీణించగా.. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ నిఫ్టీ 23,200 మార్క్ దిగువకు చేరింది. మదుపర్ల సంపదగా భావించే బీఎస్ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ దాదాపు రూ.3.5 లక్షల కోట్లు- క్షీణించి రూ.409 లక్షల కోట్లకు పడిపోయింది. సెన్సెక్స్ ఉదయం 76,882.58 పాయింట్ల వద్ద నష్టాలతో ప్రారంభమైంది. రోజంతా నష్టాల్లోనే కదలాడింది. ఇంట్రాడేలో 75,912.18 వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 1390.41 పాయింట్ల నష్టంతో 76,024.51 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 353.65 పాయింట్ల నష్టంతో 23,165 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్ 30 సూచీలో ఇండస్ ఇండ్ బ్యాంక్, జొమాటో మినహా మిగిలిన అన్ని షేర్లూ నష్టాల్లో ముగిశాయి. హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఇన్ఫోసిస్, బజాజ్ ఫైనాన్స్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. ప్రతీకార టారిఫ్‌లపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఏప్రిల్ 2న తుది నిర్ణయం ప్రకటించనున్న నేపథ్యంలో సూచీలు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొ న్నాయి. దేశీయ ఐటీ కంపెనీలకు అమెరికా నుంచే ప్రధానంగా ఆదాయం వస్తుంది. అలాంటిది అమెరికాలో ఐటీ-కి ఆశించిన మేర డిమాండ్ ఉండకపోవచ్చనే అంచనాలతో ఐటీ- స్టాక్స్‌లో అమ్మకాలు వెల్లువెత్తాయి. ముఖ్యంగా ఇన్ఫోసిస్, ఎల్ అండ్ టీ-, హెచ్‌సీఎల్ షేర్లు అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో ఇటీ-వల 70 డాలర్ల వద్ద ట్రేడయిన బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర మళ్లీ 75 డాలర్ల స్థాయికి చేరింది. భారత్ చమురును ప్రధానంగా దిగుమతి చేసుకునే దేశం కావడంతో మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. ఇటీ-వల దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలైన సెన్సెక్స్, నిఫ్టీ వరుసగా 8 సెషన్లలో దాదాపు 5 శాతానికి పైగా పెరిగాయి. మదుపర్లు లాభాల స్వీకరణకు మొగ్గు చూపడం కూడా మరో కారణమని విశ్లేషకులు

చెబుతున్నారు. ముఖ్యంగా హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, రిలయన్స్ షేర్లలో అమ్మకాలు సూచీలను డీలాపడేలా చేశాయి. వొడాఫోన్ ఐడియాలో వాటాను పెంచుకునేందుకు ప్రభుత్వం అనుమతించడంతో ఆ టెలికాం కంపెనీ షేర్లు నేడు 20 శాతం మేర రాణించాయి. స్పెక్ట్రమ్ కోసం వొడాఫోన్ ఐడియా చెల్లించాల్సిన మొత్తానికి సంబంధించి తాజాగా ఈక్విటీ- షేర్లను ప్రభుత్వానికి కేటాయిస్తున్నట్లు- సంస్థ తెలిపింది. వొడాఫోన్ ఐడియాలో ప్రభుత్వానికి 22.6 శాతం వాటా ఉండగా.. అది తాజాగా 49 శాతానికి పెరిగింది.

# హామీల అమలులో రేవంత్ విఫలం

హైదరాబాద్: రైతు భరోసా అమలు విషయంలో సీఎం రేవంత్ రెడ్డి మరోసారి తన మాటను నిలబెట్టుకోలేదని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీష్ రావు తీవ్రంగా విమర్శించారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా పోస్ట్ చేసి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా, మాట తప్పడం, రైతులను మోసం చేయడం రేవంత్ రెడ్డికి అలవాటు-గా మారిందని ఆయన ధ్వజమెత్తారు. జనవరి 26న రైతు భరోసా కింద ఇచ్చే డబ్బులను మార్చి 31లోగా రైతుల ఖాతాల్లో జమ చేస్తామని రేవంత్ రెడ్డి ప్రకటించారని, ఆ హామీ ఇంకా నెరవేరలేదని హరీష్ రావు ఎద్దేవా చేశారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లోనూ మార్చి 31 కల్లా రైతులందరికీ రైతు భరోసా అందజేస్తామని హామీ ఇచ్చారని, కానీ ఏప్రిల్ 1వ తేదీ వచ్చేసినా ఆ నిధుల గురించి ఎలాంటి ప్రకటన రాలేదని ఆయన మండిపడ్డారు. ఉగాది పండుగను పురస్కరించుకుని రైతులు రైతు భరోసా నిధుల కోసం ఎదురుచూశారని, అయితే వారికి ప్రభుత్వం చేదు అనుభవం మిగిల్చిందని హరీష్ రావు విమర్శించారు. దసరాకు ఇస్తామని చెప్పి ఇవ్వలేదని, సంక్రాంతికి అందిస్తామన్నా నిధులు రాలేదని, ఉగాది నాటికి కూడా రైతుల ఖాతాల్లో డబ్బులు జమ కాకపోవడం బాధాకరమన్నారు. కాలండర్లు మారుతున్నా రేవంత్ రెడ్డి మాట మాత్రం మారడం లేదని ఎద్దేవా చేశారు. నాట్ల సీజన్‌లో కేసీఆర్ రైతులకు రైతు బంధు అందించారని, కానీ రేవంత్ రెడ్డి కోతల సమయం వచ్చినా రైతు భరోసా అందించలేకపోయారని హరీష్ రావు ఆరోపించారు. మోసపూరిత పాలననే విధానంగా మార్చుకున్న రేవంత్ రెడ్డి రైతులను అన్ని కోణాల్లో దగా చేస్తున్నారని ఆరోపించారు.

రుణమాఫీ వాగ్దానం ఇంకా నెరవేరలేదు. ఇందిరమ్మ భరోసా పథకం కేవలం మాటలకే పరిమితమైంది. హామీలు నెరవేర్చకుండా మోసం చేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికి అలవాటుగా మారిపోయింది. ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినట్లుగానే, అసెంబ్లీలో ప్రకటించినట్లుగానే రైతు భరోసా నిధులు అందించే వరకు బీఆర్ఎస్ పార్టీ రేవంత్ రెడ్డిని ప్రశ్నిస్తూనే ఉంటు-ంది. ప్రజల్లో మీ వైఫల్యాలను ఎండగడుతూనే ఉంటుందని హరీష్ రావు హెచ్చరించారు.

# రాజకీయ లబ్ది కోసం లేనిపోని ఆరోపణలు

హైదరాబాద్: ఎటువంటి పరిస్థితుల్లోనూ సీఎం రేవంత్ రెడ్డి విద్యార్థులకు నష్టం కలిగించే ప్రయత్నం చేయలేదని, భవిష్యత్తులో కూడా చేయబోరని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ స్పష్టం చేశారు. ఆయన మంగళవారం మీడియాతో మాట్లాడారు. ప్రతీ విషయాన్ని రాజకీయం చేసి ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకురావాలనే కుట్ర బీజేపీ, బీఆర్ఎస్ కలసికట్టుగా చేస్తున్నాయని ఆరోపించారు. రాష్ట్ర అభివృద్ధి కోసం, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయాలు తీసుకుంటు-న్నారని అద్దంకి దయాకర్ పేర్కొన్నారు. అభివృద్ధి చెందే రాష్ట్రంలో భూములు ఆదాయ వనరుగా మారాలని ప్రభుత్వం భావిస్తోందని, విద్యార్థులకు ఏమాత్రం నష్టం కలగకుండా ప్రభుత్వ విధానాలు కొనసాగుతాయని ఆయన స్పష్టం చేశారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ పక్కన ఉన్న సర్వే నెంబర్ 25లో గల 400 ఎకరాల భూమిని సీఎం రేవంత్ రెడ్డి కోర్టులో పోరాటం చేసి సాధించారని అద్దంకి దయాకర్ తెలిపారు. చట్టాలను గౌరవిస్తూ, న్యాయపరమైన మార్గంలోనే భూమిని రాబట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేసిందని చెప్పారు. ఈ భూమిని అభివృద్ధి చేసి రాష్ట్రానికి ఆదాయం తెచ్చేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రయత్నిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో కేసీఆర్, కేటీఆర్ ఈ భూములను వేలం వేసి ప్రైవేట్ వ్యక్తులకు కేటాయించాలని చూశారని, అప్పుడు కాంగ్రెస్ పార్టీ దీన్ని తీవ్రంగా వ్యతిరేకించిందని అద్దంకి దయాకర్ గుర్తుచేశారు. అందువల్లే ఈ భూమి ఇప్పటికి ప్రభుత్వ ఆధీనంలో ఉందని, విద్యార్థులకు నష్టం కలగకుండా రేవంత్ రెడ్డి అన్ని జాగ్రత్తలు తీసుకుంటు-న్నారని తెలిపారు. 1970లలో అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ ఐఈ÷ఖ కోసం 2500 ఎకరాల భూమిని కేటాయించారని అద్దంకి దయాకర్ తెలిపారు. కానీ ఇప్పుడు కొన్ని రాజకీయ పార్టీలు విద్యార్థుల భావోద్వేగాలను రెచ్చగొట్టి తమ రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించుకుంటున్నాయని మండిపడ్డారు.

జాతీయ దినపత్రిక Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020
ఉదయం న్యూస్

# సంపాదకీయం

## సంక్షేమం పేరుతో..దివాళా తీయిస్తే ఎలా !

సంక్షేమం పేరుతో ఉచిత పథకాలు అమలు చేయమని చెప్పిందెవరు..ఉచిత బియ్యాలు, ఉచిత పందేరాలు... 58 ఏళ్లకే పెన్షన్లు...రాజకీయ నాయకులకు జీతభత్యాలు..ఇవన్నీ ఎవరి కోసం..ప్రజలు కట్టిన పన్నులతో పాటన చేయాల్సిన నేతలు రాష్ట్రాలను దివాళా తీయించేస్తున్నారు. అభివృద్ధి అంటే పెన్షన్లు పంచడం, సన్నబియ్యం పంచడం ఇదేనా..ఇవన్నీ నిలదీయడానికి ప్రజలంతా సిద్ధం కావాలి. ఎపి కావచ్చు.. తెలంగాణ కావచ్చు....ధరల గురించి మాట్లాడరు. అభివృద్ధి గురించి మాట్లాడరు. వారి సెక్యూరిటీ, ఆకాశ హర్మ్యాలను నిర్మించుకోవడం...ప్రజల డబ్బుతో సోకులు చేసుకోవడం ఇదా పాలన అంటే..అన్నది ప్రజలంతా ఆలోచించాలి. జగన్ తన హయాంలో రాజధాని, పోలవరం నిర్మాణాలను పక్కన పెట్టారు. విశాఖ భీమిలి దగ్గర మాత్రం అద్భుత సౌధాలను నిర్మించుకున్నారు. దీనికి నాటి పాలకులు నేటికీ సమర్థించు కుంటున్నారు. ఇంతకన్నా దౌర్భాగ్యం ఉండదు. ఇలాంటి పాలకులు అవసరమా అని ఆలోచన చేయాలి. రాష్ట్రాలను అప్పుల్లో కూరుకు పోయేలా చేసి...దివాళా తీయించిన నేతలు నీతి వాక్యాలు పలుకుతున్నారు. అభివృద్ధి చేశామని గొప్పలు చెప్పుకుంటున్నారు. సకాలంలో ధాన్యం కొనుగోళ్లు చేయరు. మిర్చి పండితే కొనుగోలు చేయలేరు. విద్యుత్, వైద్యం, విద్యారంగాలను పటిష్టంట చేయరు. ఇవన్నీ మరచి పందేరాలు చేస్తున్న ...వీరా మన పాలకులు ..అయినందుకు సిగ్గు పడాలి. ఇక తాజాగా హైదరాబాద్ సెంట్రల్ వర్సిటీకి చెందిన 400 ఎకరాల భూమిని నిస్సిగ్గుగా అమ్మాలనుకోవడం రేవంత్ ప్రభుత్వ దివాళాకోరు విధానం కాక మరోటి కాదు. పెన్షన్లు, ఉచిత బస్సు, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్లు వంటి పథకాలు ఎవరు అడిగారు. ఇవ్వడానికి డబ్బులు ఉన్నాయో లేదో ఆలోచించకుండా ఇష్టారీతిన హామీలు ఇచ్చి ఇప్పుడు భూములు, ఆస్తులు తెగనమ్మితే ఎలా. నీతులు పలుకుతున్న గత బిఆర్ఎస్ పాలకులు కూడా ఇంతకన్నా భిన్నంగా చేయలేదు. వారి హయాంలోనూ భూములు అమ్ముకున్నారు. పేదలు ఇళ్లు కొనగలిగేలా పరిస్థితులు ఉంటే మూసీ మురికిలో ఎందుకు నివసిస్తారు. మూసీ సుందరీకరణ పేరుతో వారిని నిర్వాసితులను చేయడం ఎంతవరకు సమంజసం. మూసీ సుందరీకరణ, పర్యావరణ పరిరక్షణ పేరిట పేదల ఇళ్లు కూల్చడం ఎంతవరకు సబబు. లగచర్లలో ఫార్మా పేరుతో దాడులు జరిగాయి. అభివృద్ధి పేరుతో గిరిజన తండాలపైకి వెళ్లారు. పాలకులు పక్కా రియల్ ఏజెంట్లలాగా మారితే ఇక రక్షించేదెవరన్నది గుర్తించాలి. చెప్పిన పథకాల అమలుకు, ఖజానా నింపుకోవడమే కాంగ్రెస్ నాయకులు హెచ్‌సియూ భూములను అమ్ముకుంటామంటే ఎలా! హెచ్‌సియూ భూములు అమ్మకాన్ని ఎవ్వరైనా తీవ్రంగా తప్పు పట్టాల్సిందే. హైదరాబాద్‌లో హెచ్‌సీయూ పరిసర ప్రాంతాలే కాస్త ఆక్సిజన్ ఇచ్చే ప్రాంతాలుగా ఉన్నాయి. వీటిని కూడా లేకుండా చేస్తామనే దుర్మార్గపు ఆలోచన సరికాదు. 400 ఎకరాలు అమ్మి.. రూ.30వేల కోట్లు రాబట్టుకోవాలని అధికార పార్టీ నేతలు చేస్తున్న ప్రయత్నాలు మానుకోవాలి. చ్‌సీయూ విద్యార్థుల పోరాటానికి అందరూ అండగా నిలవడం ద్వారా విలువైన భూములను కాపాడాలి. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల పరిరక్షణ కోసం పాటుపడుతున్న విద్యార్థులపైన ప్రభుత్వం అణచివేతకు పాల్పడడం తగదు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ దేశంలో పేరు ప్రఖ్యాతలు సాధించుకుంది. అక్కడ చదివిన విద్యార్థులు దేశ విదేశాల్లో గొప్పగా రాణిస్తున్నారు. దేశానికి తలమానికంగా ఉన్న విద్యాసంస్థల్లో ఒకటిగా ఉంది. హైదరాబాద్ నగర భవిష్యత్తు కోసం విశ్వవిద్యాలయ భవిష్యత్తు కోసం భూముల వేలం తగదని ప్రభుత్వం పెద్దలు గుర్తించాలి. భూములు ప్రభుత్వానివే అని చెబుతున్న సిఎం, మంత్రులు వాటిని రక్షించేందుకు చర్యలు తీసుకోవాలి. వాటిని అన్యాక్రాంతం కాకుండా చూడాలి. యూనివర్సిటీ భూములపైన రాజకీయం చేస్తున్న తీరు మంచిది

కాదు. బుల్డోజర్లను పెట్టి అక్కడున్న చెట్లను తొలగించి చదును చయడం సరికాదు. హైదరాబాద్‌కి ఊపిరినిచ్చే కొన్ని గ్రీన్ ప్రాంతాలలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ, దాని చుట్టూ ఉన్న ప్రాంతాలే. ఇప్పటికే కొండలు, గుట్టలను మాయం చేస్తున్నారు. హైదరాబాద్లో ఇప్పటికే కొండలు గుట్టలు మాయం అయ్యాయి. ఎక్కడపడితే అక్కడ ఇవి ధ్వంసం చేయడం సరికాదు. వీటిని కూడా ఆపాలి. ఇలాచేస్తూ పోతే భవిష్యత్తులో ఢిల్లీ మాదిరి ఊపిరి పీల్చుకోవడమే కష్టం అయ్యే పరిస్థితి ఏర్పడుతుంది. పర్యావరణ నష్టం ప్రభావంపై అధ్యయనం చేయాలి. ఇప్పటికే హైదరాబాద్‌లో వేల ఎకరాలు మాయం అయ్యాయి. పర్యావరణ విధ్వంసాన్ని వెంటనే ఆపాలని రేవంత్ ప్రభుత్వానికి రాజకీయపార్టీలు కూడా సూచించాయి. పచ్చదనం, జీవవైవిధ్యాన్ని నాశనం చేయడం సరికాదని పాలకులు గుర్తించాలి. నిధుల సమీకరణ కోసం ఈ తరహా చర్యలు చేపట్టడం కూడా మంచిది కాదు. ముందుగా ఉచిత పథకాలను సమీక్షించాలి. నష్టాలను తెచ్చే పథకాల్లో కోతలు విధించుకోవాలి. అప్పులకు,భేషజాలకు పోకుండా ఉన్న ఆదాయంతోనే ప్రభుత్వాన్ని నడపాలి. రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోంచి బయటపడేయాలంటే అమ్మకాలు.. కాదు ఆస్తులు సృష్టించాలి. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విశ్వవిద్యాలయం భూముల అమ్మకం ప్రతిపాదనను వెంటనే ఉపసంహరించుకోవాలి. విద్యార్థులు, అధ్యాపకులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నా ప్రభుత్వం మొండిగా ముందుకు వెళ్ళడం సరికాదు. ఇప్పటికే హైదరాబాద్‌లో శ్మశానవాటికలకు కూడా జాగా దొరకని పరిస్థితి వచ్చింది. పార్కులకు సైతం స్థలం లేక కాంక్రీట్ జంగల్‌గా మారుతోంది. హైదరాబాద్ లో కబ్జాలను గుర్తించి ముందుగా వాటిని విముక్తం చేయాలి. చెరువులు కబ్జాలను గుర్తించాలి. అందుకు హైడ్రా చేస్తున్న కృషిని మరింతగా ప్రోత్సహించాలి. హైదరాబాద్ నగరంతో పాటు చుట్టుపక్కల కబ్జాలను గుర్తించి, ఆ భూములను స్వాధీనం చేసుకోవాలి. డబ్బులను వృథా చేసే ఓట్ల పథకాలకు పాతరేసినప్పుడే రాష్ట్రం అప్పుల ఊబినుంచి బయటపడగలదు. ఇది చంద్రబాబుకైనా మరెవ్వరికైనా వర్తిస్తుంది. సంక్షేమం పేరుతో అప్పులు చేసి, పందేరాలు చేయడం ఎంతమాత్రం కాదు. ఫ్రీ పథకాలను ఇకనైనా సమీక్షించడం క్షేమకరం.

# పక్కదారి పడుతున్న చౌక బియ్యం - బస్తాల కొద్ది అక్రమాలు

**అధికారుల అండతో పేదల బియ్యం స్మగ్లర్ల పరం**

**అక్రమ దారులతో అధికారుల కుమ్మక్కు**

**అక్రమ దారులు ఇచ్చే ముడుపులతో అధికారుల ఖుషి**

**నేరుగా రైసు**

**మిల్లులకు చేరుతున్న చౌక బియ్యం - అక్కడే పాలిష్**

**నాయకులకు సన్మానాలు సత్కారాలు చేస్తున్న స్మగ్లర్లు**

**బద్వేల్ లో దాదాపు ఐదు కోట్ల రూపాయల ఖర్చుతో ఒక స్మగ్లర్ ఇంటి నిర్మాణం ?**

**బద్వేలు ఉదయం ప్రతినిధి**




ప్రభుత్వం నిరుపేదలకు అందిస్తున్న చౌక బియ్యం అధికారుల అండతో పెద్ద మొత్తంలో నల్ల బజారుకు తరలిపోతుంది బద్వేల్ కేంద్రంగా ప్రతినెల టన్నులకొద్ది చౌక బియ్యం తమిళనాడు కర్ణాటక రాష్ట్రాలకు తరలిస్తున్నారు ఇది చాలాకాలంగా జరుగుతున్న విషయం ఇది అందరికీ తెలిసిన బహిరంగ రహస్యం అక్రమంగా బియ్యం తరలిస్తున్న వారు తమకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఉండేందుకు అధికారపక్షం ప్రతిపక్షం నేతలకు పండుగ రోజుల్లో సన్మానాలు సత్కారాలు చేసి వారు మెప్పు పొందుతుంటారు ఇది కూడా అందరికీ తెలిసిన బహిరంగ రహస్యం తాజాగా రెండు రోజుల క్రితం జరిగిన ఉగాది రంజాన్ పండుగ రోజుల్లో నాయకులకు సన్మానం సత్కారాలు జరిపిన సందర్భాలు ఉన్నాయి చౌక బియ్యాన్ని పక్క రాష్ట్రాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు ప్రతినెల చౌక బియ్యం తరలించడం వల్ల అన్ని ఖర్చులు పోను కోటి రూపాయలు వరకు ఒక్కో అక్రమ దారునికి మిగులుతుందని విశ్వసనీయ సమాచారం సంబంధిత అధికారులకు అన్ని తెలిసి కూడా కనీసం నామమాత్రం చర్యలు తీసుకోవడం లేదు

చౌక బియ్యం తరలించే వారు ఇచ్చే ముడుపులు కారణమని సమాచారం బద్వేలు కేంద్రంగా ప్రతి వార్డులో ఇంటికి వెళ్లి చౌక బియ్యాన్ని సేకరిస్తున్నారు కిలో 20 రూపాయలు ప్రకారం తీసుకుంటున్నారు చౌక బియ్యం తరలిస్తున్న వారు ఎవరు అనే విషయం ప్రత్యేకంగా చెప్పన అవసరం లేదు ఏ సమయంలో చౌక బియ్యాన్ని ఎక్కడికి తరలిస్తున్నారు తరలిస్తున్న వెహికల్ నెంబర్ తో సహా అధికారులకు బాగా తెలుసు అయినప్పటికీ వారు ఏమి తెలియనట్లుగానే వ్యవహరిస్తారు రేషన్ బియ్యం ఎక్కడ పట్టుబడిన దాని మూలాలు బద్వేల్ లో ఉన్నాయంటే ప్రతినెల ఏ స్థాయిలో అక్రమ రవాణా జరుగుతుందో చెప్పకనే తెలిసిపోతుంది బద్వేలు గోదాం నుంచి చౌక డిపోలకు రేషన్ బియ్యం చేరుతాయి ప్రతి నెల వచ్చే ఈ రేషన్ బియ్యం కొన్నిసార్లు డిపోలకు చేరకముందే నేరుగా గోదాం నుంచి స్టగ్లర్ల ప్రవేట్ గోడౌన్లకు చేరుతుంటాయి ఇది కూడా సంబంధిత అధికారులకు బాగా తెలుసు అయినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోరు సమయం లేనప్పుడు రేషన్ బియ్యాన్ని కొద్దిరోజులపాటు నిలువ ఉంచేందుకు స్మగ్లర్లు బద్వేలు కేంద్రంగాదాదాపు 10 వరకు ప్రైవేట్ గోదాములు ఏర్పాటు చేసుకున్నట్లు విశ్వసనీయ సమాచారం స్మగ్లర్ల నెట్వర్కు ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు రేషన్ బియ్యం నిల్వ ఉంచే ప్రైవేటు గోడౌన్లు గురించి సంబంధిత అధికారులకు తెలియదా ?

అంటే ఎంతో బాగా తెలుసు కానీ ఏమాత్రం చర్యలు తీసుకోరు గతంలో బద్వేలు గోదాము లో పనిచేసిన ఒక అధికారి నేరుగా ఒక స్మగ్లర్ ఏర్పాటుచేసిన వాహనంలో రేషన్ బియ్యాన్ని

లోడ్ చేస్తూ ఉన్నత అధికారులకు పట్టుపడ్డాడు ఆ తర్వాత స్మగ్లర్లే పై అధికారులతో మాట్లాడి వారు అడిగిన ముడుపులిచ్చి తిరిగి అదే అధికారిని బద్వేలు గోదాంకు తెచ్చుకున్నారు గోదాంలో పనిచేస్తున్న కొందరు ప్రైవేట్ వ్యక్తుల

ద్వారా ఈ వ్యవహారం నడుస్తున్నట్లు సమాచారం

ఇటీవల జరిగిన ఎన్నికల సమయంలో పెద్ద ఎత్తున రేషన్ బియ్యం ఇతర నిత్యవసర వస్తువులు నల్ల బజారుకు ప్రైవేటు వ్యక్తుల సాయంతో తరలించారు ఈ విషయంపై అధికారులకు లికిత పూర్వక ఫిర్యాదులు వచ్చినప్పటికీ తాము ఎన్నికల నిర్వాహనకు వచ్చిన అధికారులమని చెప్పి ఫిర్యాదులు పక్కన పెట్టారు అధికారులు పట్టించుకోకపోవడంతో ఆ ఫిర్యాదులు అడ్డుపెట్టుకొని కొందరు రెవెన్యూ సిబ్బంది స్మగ్లర్లను తమదైన పద్ధతిలో బెదిరించి బాగానే వారి నుంచి ముడుపులు దండుకున్నారు ఈ విషయం ఇప్పటికీ చర్చగానే ఉంది ఇంకో విషయం ఏమంటే సగ్లర్లు అన్ని రాజకీయ పార్టీల నాయకులతో మంచి సంబంధాలు కలిగి ఉంటారు పండుగల సమయంలో వారికి సన్మానాలు సత్కారాలు చేస్తూ ఉంటారు ఎక్కువ శాతం రేషన్ బియ్యాన్ని పక్క రాష్ట్రాలకు రవాణా చేస్తుండగా మిగిలిన బియ్యాన్ని ముందుగానే ఒప్పందం చేసుకున్న రైస్ మిల్లులకు

తరలించి అక్కడ పాలిష్ పట్టించి బహిరంగ మార్కెట్లో విక్రయిస్తుంటారు గతంలో బద్వేలు పట్టణంలో అధికారులు రెండు మూడు రైస్ మిల్లులో పాలిష్ పట్టిన రేషన్ బియ్యం పట్టుకున్న సందర్భాలు లేకపోలేదు ఇవి కేవలం నామమాత్రం చర్యలే ప్రతినెల 300 నుంచి 350 క్వింటాళ్ల రేషన్ బియ్యం స్పగ్లర్ల పరం అవుతుందంటే వారి నెట్వర్క్ ఏ స్థాయిలో ఉందో తెలిసిపోతుంది వారి అక్రమ సంపాదన కూడా కంప్యూటర్ లెక్కలు కూడా అందవని చెప్పాలి పైకి పెద్ద మనుషుల స్థాయిలో చలామణి.

# దేశంలోనే సన్నబియ్యం పథకం చారిత్రాత్మకం:

## రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



కరీంనగర్లో సన్న బియ్యం పంపిణీపథకానికి శ్రీకారం పేదలకు సన్న బియ్యం పంపిణీభారతదేశంలోనే ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా ధనికులు తినే సన్నబియ్యాన్ని పేదలకు అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమేనని రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. దేశ చరిత్రలోనే సన్న బియ్యం పంపిణీ పథకం చారిత్రాత్మక మని, ముఖ్యమంత్రి పేదల కోసం మహత్తరమైన పథకానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. రాష్ట్రంలో దారిద్ర రేఖకు దిగువన ఉన్న ప్రతి ఒక్కరికి ఉచితంగా తినదగిన బియ్యం సరఫరా చేస్తామని, ఈ పథకం పేదల గుండెల్లో నిలిచే పథకమని మంత్రి పేర్కొన్నారు. కరీంనగర్ పట్టణం హౌసింగ్ బోర్డ్ కాలనీ లో మంగళవారం సన్న బియ్యం పంపిణీ పథకాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులకు మంత్రి సన్న బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ. ధనికులు తినే సన్నబియ్యాన్ని పేదలకు తమ ప్రభుత్వం అందిస్తున్నదని, ఈ పథకాన్ని పేద ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలో అర్హులైన పేద ప్రజలందరికీ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం తో పాటు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తుందని మంత్రి వెల్లడించారు. కరీంనగర్ జిల్లాలో 566 రేషన్ షాపుల ద్వారా 2,76,930 రేషన్ కార్డ్ దారులకు, ఎనిమిది లక్షల పదివేల మందికి ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రతినెల ఒక్కొక్కరికి ఆరు కిలో చొప్పున సన్న బియ్యం అందిస్తామని తెలిపారు. కరీంనగర్ జిల్లాలో వానాకాలంలో 72 లక్షల మెట్రిక్ టన్నుల సన్న రకం వరి ధాన్యం ఉత్పత్తి అయిందని, దీని ద్వారా 34 వేల మెట్రిక్ టన్నుల సన్నబియ్యం అందుబాటులోకి వచ్చిందని వెల్లడించారు. తమ ప్రభుత్వం సన్న రకం వరి ధాన్యం పండించేందుకు రైతులకు ఎకరానికి బోనస్ 500 రూపాయల చొప్పున అందిస్తున్నదని తెలిపారు. రైతులకు దాదాపు 36 కోట్ల రూపాయలు సన్న రకం వరి ధాన్యానికి బోనస్ కింద అందించామని చెప్పారు. పదేళ్లు పాలించిన టిఆర్ఎస్ సర్కారు ఇలాంటి ఆలోచన చేయకపోవడం శోచనీయ మన్నారు. పేద ప్రజలను ఏమాత్రం పట్టించుకోలేదన్నారు. కరీంనగర్ లో తాగునీటికి ఎలాంటి డోకా లేదని, కొందరు ప్రజలను కన్ఫ్యూజన్ చేసేందుకు తాగునీటి సమస్య ఉందని రాద్ధాంతం చేస్తున్నారని పేర్కొన్నారు. వారి మాటలను ప్రజలు నమ్మవద్దని సూచించారు. కరీంనగర్లో జూలై వరకు ఎలాంటి తాగునీటికి ఎలాంటి సమస్య ఉండదని, ఒకవేళ ఎక్కడైనా తలెత్తినా అధికారులు తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటారని మంత్రి పేర్కొన్నారు. ఎల్ఎండి రిజర్వాయర్లో ప్రస్తుతం 5.70 టీఎంసీల నీరు ఉందని, జూలై నెల వరకు కరీంనగర్ లో తాగునీటి సమస్యకు ఎలాంటి డోకా లేదని తెలిపారు. మిడ్ మానేర్ రిజర్వాయర్లో ప్రస్తుతం 8.78 టీఎంసీల నీరు అందుబాటులో ఉందని తెలిపారు. తాగు నీటిపరంగా ఎలాంటి ఇబ్బందులు రావని, ఒకవేళ ఎక్కడైనా తలెత్తిన అధికారులు ముందస్తు చర్యలు తీసుకుంటారని మంత్రి భరోసా ఇచ్చారు. సమర్థవంతంగా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. తాగునీటిపై రాజకీయం చేసే వారిని ప్రజలు నమ్మరని పేర్కొన్నారు. మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ దేశ చరిత్రలోనే సన్న బియ్యం పంపిణీ పథకం విప్లవాత్మకమైం దని ప్రజలంతా ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ధనికులు తినే బియ్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు అందిస్తున్నదని, కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధికి నిదర్శనంగా పనిచేస్తుందని తెలిపారు. ఇన్ని రోజులు దొడ్డు బియ్యం అందించిన నేపథ్యంలో తలెత్తిన ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని పేదలకు సన్న రకం బియ్యం అందిస్తున్నదని వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక రకాలుగా ఆలోచించి ఈ మహత్తరమైన పథకానికి రూపకల్పన చేశారని తెలిపారు. బియ్యం పక్కదారి పట్టకుండా ఉండేందుకే సన్న రకం బియ్యం పంపిణీని ప్రభుత్వం చేపట్టిందని పేర్కొన్నారు. పేద ప్రజలంతా సన్నరకం బియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మంత్రి పలువురూ లబ్ధిదారులకు సన్నారకం బియాన్ని పంపిణీ చేశారు. ఈ సమావేశంలోఅదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్ రెవిన్యూ డివిజనల్ అధికారి మహేశ్వర్, డీఎస్ఓ నర్సింగరావు, సివిల్ సప్లై డిఎం రజనీకాంత్, అర్బన్ బ్యాంకు అసోసియేటెడ్ చైర్మన్ గడ్డం విలాస్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు ఆకుల పద్మ ప్రకాష్ నేతి కుంట యాదయ్య, నాయకులు మల్లికార్జున రాజేందర్, ఆకార భాస్కర్ రెడ్డి, మాచర్ల ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 4న కర్నూలులో నిర్వహించబోయే ఏపీ రైతు సంఘం (ఏఐకెఎస్) జాతీయ సదస్సును జయప్రదం చేయండి.

### దేవనకొండలో ఏఐకెఎస్ ప్రచార జీపుజాత ప్రారంభం.

**ఉదయం న్యూస్ :దేవనకొండ ఏప్రిల్ 1**




పెండింగ్లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి రైతాంగానికి సాగునీరు ఇవ్వాలని, డాక్టర్ స్వామినాథన్ కమిటీ సిఫారసులను అమలు చేయాలని, రైతులు పండించిన అన్ని రకాల పంటలకు కనీసం మద్దతు ధర ఇవ్వాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే. మద్దిలేటి శెట్టి, ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కే. నాగేంద్రయ్య, ఏపీ కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి కే. తిమ్మయ్య, సిపిఐ మండల ప్రధాన కార్యదర్శి ఎం. నరసరావు లు డిమాండ్ చేశారు. మంగళవారం దేవనకొండ లో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం (ఏఐకెఎస్) ఆధ్వర్యంలో ఈనెల 4వ తేదీన కర్నూలులో నిర్వహించబోయే జాతీయ సదస్సు జయప్రదం చేయాలని ఆలూరు నియోజకవర్గ వ్యాప్తంగా విస్తృత ప్రచార నిమిత్తం జీపు జాత ను ఏపీ రైతు సంఘం దేవనకొండ మండల కార్యదర్శి ఎం. వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో దేవనకొండ మండల కేంద్రంలో ప్రారంభించడం జరిగింది. జీపు జాత ను జండా ఊపి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే. మద్దిలేటి శెట్టి గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కర్నూలు జిల్లా రైతాంగ సమస్యల పరిష్కారం కోరుతూ ఈ నెల నాలుగవ తేదీన కర్నూల్ లో జాతీయ సదస్సు నిర్వహించనున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ సదస్సులో భాగంగా రాష్ట్ర, జాతీయ నేతలు మరియు వ్యవసాయరంగ నిపుణులు పాల్గొననున్నట్లు తెలిపారు. కావున జిల్లాలోని రైతులు ఈ సదస్సులో వేలాదిగా పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రైతు సంఘం నాయకులు వై. నాగేశ్వరరావు, పి. ప్రసాద్, పి. రాజన్న, దస్తగిరి, రామాంజనేయులు, వీరాంజి, రఫీ, శంకర్,కోదండ, శ్రీనివాసులు, నాగేంద్ర, బలరాముడు,నరేష్, గోవిందు, అంజి తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్తు బిల్లు రీడర్లకు ఉద్యోగ భద్రత కల్పించి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి కోరుతూ సమ్మె

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**




గత 10,15 సంవత్సరాల గా విద్యుత్ శాఖలో బిల్లు లీడర్లుగా పనిచేస్తున్న కార్మికులకు ఎటువంటి ఉద్యోగ భద్రత లేకుండా కనీస వేతనం చెల్లించకుండా పనిచేయుచుకుంటున్నారని వారికి ఉద్యోగ భద్రత కల్పించి సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని ప్రధానమైన డిమాండ్లతో బిల్ రీడర్ల సమ్మెకు సిద్ధమయ్యారు అందులో భాగంగా ఆళ్లగడ్డ పట్టణ కేంద్రంలో బిల్ రీడర్ల ప్రత్యేక సమావేశం జరిగింది ఈ సమావేశంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ నాగరాజు సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తాళ్ల శ్రీనివాసులు రైతు సంఘం జిల్లా నాయకులు టి రామచంద్రుడు సిఐటియు పట్టణ కార్యదర్శి టి రమేష్ మాట్లాడుతూ విద్యుత్తు శాఖలో బిల్లు రీడర్లుగా గత కొన్ని సంవత్సరాలుగా అతి తక్కువ వేతనంతో పీస్ రేట్ పద్ధతిన పనిచేస్తూ ఎటువంటి ఉద్యోగ భద్రత లేక కనీస వేతన నోచుకోక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వీరి సమస్యలను ప్రతి సంవత్సరం ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తున్న పీస్ రేటు విధానం రద్దు చేయాలని కనీస వేతనం నిర్ణయించాలని కోరినప్పటికీ ప్రభుత్వాలు ఉన్నతాధికారులు పట్టి పట్టనట్లు వ్యవహరిస్తూ ఉన్నారు అనేక సందర్భాల్లో ఇచ్చినటువంటి వాగ్దానాల్ని అమలు చేయకపోగా ఈరోజు బిల్ రీడర్ల ఉద్యోగానికి ముప్పు వచ్చే పద్ధతుల్లో సంస్థలో విధానాలు తయారైందని వాపోయారు విద్యుత్తు సంస్కరణలు వేగవంతం అవుతున్నటువంటి తరుణంలో ఈరోజు రాష్ట్రంలో స్మార్ట్ మీటర్లు ఇంటింటికి బిగిస్తామని ప్రీపెయిడ్ ద్వారానే కరెంటు బిల్లులు చెల్లించాల్సి వస్తుందని చర్చ జరుగుతుంది ఇక నేరుగా ప్రీపెయిడ్ ద్వారానే కరెంటు బిల్లులు చెల్లించే పద్ధతి వస్తే మీటర్ రీడర్స్ ఇక అక్కరకు రారు అని చర్చ జరుగుతోంది కావున మీటర్ రీడర్స్ యొక్క ఉద్యోగ భద్రతను కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉన్నతాధికారులకు ఉందని అందుకోసం ఉద్యోగ భద్రత కనీస వేతనం ఇవ్వాలని కొత్త ప్రభుత్వానికి ఎస్పీడీసీఎల్ ఉన్నత అధికారుల దృష్టికి తీసుకొచ్చినప్పటికీ యధావిధిగా నిర్లక్ష్య ధోరణి కొనసాగిస్తున్న నేపథ్యంలోనే 21 రోజులు ముందు సమ్మె నోటీసు ఇచ్చి ఏప్రిల్ ఒకటో తేదీన ఏరోజైనా సమ్మె చేస్తామని చెప్పినా అధికారులు ఏమాత్రం స్పందన లేదని ఈ విషయంలో స్పష్టత ఇవ్వకపోవడం కారణంగానే సమ్మె ప్రారంభించామని ఈ సమ్మెను రాతపూర్వకమైన హామీ వచ్చేదాకా కొనసాగిస్తామని అందుకు సమ్మెకు సిఐటియు సంపూర్ణ సహకారం అందిస్తామని చెప్పారు ఈ సందర్భంగా మీటర్ రీడర్స్ మాట్లాడుతూ కేవలం పీఎస్ రేటు పేరు మీద 9000 రూపాయలు మాత్రమే జీతం ఇస్తూ కుటుంబం పోషణ చేయాలంటే ఎలా సాధ్యమవుతుందని కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని సుప్రీంకోర్టు చెప్పినప్పటికీ కనీస వేతనం చెల్లించే విషయంలో ఇప్పటికీ దాటవేత ధోరణితో వ్యవహరిస్తున్నటువంటి కారణంగానే ఈరోజు సమ్మెకు వెళ్లాల్సి వచ్చిందని అన్నారు ప్రభుత్వం ఉద్యోగ భద్రత కనీస వేతన విషయంలో రాతపూర్వకమైనటవంటి స్పష్టత ఇవ్వకపోతే నిరవధిక సమ్మెకు కూడా సిద్ధపడాల్సి వస్తాదని వారు హెచ్చరించారు సమావేశం అనంతరం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నుండి నాలుగు రోడ్ల కూడలి వరకు ప్రదర్శన నిర్వహించారు ప్రదర్శనలో పీస్ రేటు విధానాన్ని రద్దు చేయాలని బిల్ రీడర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని నిర్ణయించారు అనంతరం నాలుగు కూడలి రోడ్ల వద్ద నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిల్లింగ్ రీడర్స్ రమణ, మస్తాన్, సురేష్, శివా, విష్ణు. సిఐటియు జిల్లా అధ్యక్షులు నాగరాజు గారు జిల్లా సెక్రెటరీ తాళ్ల శ్రీనివాసులు గారు రైతు సంఘం అధ్యక్షులు రామచంద్రుడు గారు ఆళ్లగడ్డ సిఐటి కార్యదర్శి రమేష్ బాబు. తదితరులు పాల్గొనడం

# తుగ్గలి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి

**వైయస్సార్సీపి జిల్లా ఉపాధ్యక్షులు జిట్టా నగేష్ యాదవ్.**

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



తుగ్గలి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షులు జిట్టా నాగేష్ యాదవ్ తెలియజేశారు. జిల్లాలో అత్యంత వెనుకబడిన తుగ్గలి మండలాన్ని ప్రభుత్వము కరువు మండలంగా ప్రకటించకపోవడం చాలా బాధాకరమని వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షులు జిట్టా నగేష్ యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ సంవత్సరం తుగ్గలి, రాతన,అమీనాబాద్,ఉప్పర్లపల్లి తదితర గ్రామాలలోనే నల్లరేగడి పొలాల్లో రబీ కింద సాగుచేసిన పప్పుశనగ,జొన్న, తదితర పంటలు పూర్తిగా దిగుబడి రాక రైతులు అప్పుల్లో కూరుకుపోయారని ఆయన అన్నారు. కనీసం ఈ ప్రాంతానికి ఎలాంటి సాగునీరు లేదని,మొత్తం వర్షాధారం పైనే ఆధారపడి రైతులు పంటలు సాగు చేసుకుంటున్నారని అన్నారు. అయితే ప్రభుత్వం తుగ్గలి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించకపోవడం చాలా బాధాకరమన్నారు. ఈ విషయంపై ప్రభుత్వం స్పందించి కరువు మండలంగా ప్రకటించేదాకా రైతులతో కలిసి వైఎస్ఆర్సిపి పార్టీ ఆందోళన కార్యక్రమాలు చేపట్టేందుకు సిద్ధమవుతామని ఆయన తెలిపారు. మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి,మండల వైసిపి నాయకులతో చర్చించి ఆందోళన కార్యక్రమాలకు సిద్ధమవుతామని జిల్లా ఉపాధ్యక్షుడు జిట్టా నాగేష్ యాదవ్ తెలియజేశారు.

# జీవకోటికి ప్రాణాధారం

**పెదకూరపాడు,ఏప్రిల్ 1**





జీవకోటికి ప్రాణాధారం నీరేనని ఆనీరు లేనిదే జీవం లేదని ఆడిట్ డిపార్ట్మెంట్ స్టేట్ డిప్యూటీ డైరెక్టర్ కొర్లకుంట సుబ్బారావు అన్నారు. జన చైతన్య సమితి ఆధ్వర్యంలో నియోజకవర్గ కేంద్రమైన పెదకూరపాడులో సత్తనపల్లి నుండి అమరావతి వెళ్లే ఆర్ అండ్ బి రోడ్డు పక్కన ఏర్పాటుచేసిన మినరల్ వాటర్ చలివేంద్రాన్ని సుబ్బారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ నిత్యం ఈ మార్గంలో వందలాదిమంది వివిధ రూపాలలో ప్రయాణిస్తూ ఉంటారని అలాంటి ప్రయాణికులకు దాహార్తి తీర్చటానికి ఈచలివేంద్రం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ప్రముఖ ఆర్కిటెక్ తమ్మవరం గ్రామ మాజీ సర్పంచ్ తోట శ్రీనివాసరావు,బుచ్చయ్య పాలెం మాజీ సర్పంచ్ పరుచూరి పూర్ణచంద్రరావులు మాట్లాడుతూ భావితరాల భవిష్యత్తు కోసం ప్రతి నీటి బొట్టును కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని,తాగునీటిని వృధా చేయవద్దని అన్నారు. ఈకార్యక్రమంలో జన చైతన్య సమితి కార్యదర్శి తుల్లూరి సాంబశివరావు మాట్లాడుతూ ప్రతి ఏడాది సిలువైన చెప్పడానికి తాగునీటితోపాటు మజ్జిగ, నిమ్మరసాన్ని కూడా అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జనచైతన్య సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసరి విజయ్ బెన్నిబాబు,కొ్రపాటి వెంకటేశ్వర్లు,అమృత ల్యాబ్ ప్రొప్రైటర్ చిరుమామిళ్ల రాఘవరావు,విప్పర్ల శ్రీనివాసరెడ్డి,షేక్ లియాఖత్ ఆలీ,వెలితోటి అనిల్ కుమార్,దార ఫ్రాన్సిస్ తదితరులు పాల్గొన్నారు.



**ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీలో భాగంగా నగరంలోని సాయిబాబా సంజీవ నగర్ లో పెన్షన్ పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా గారుఅరుణ జ్యోతి, శంకరమ్మ గార్లకు వితంతు పెన్షన్లు, దేవర్ల నరసింహులు, భీమక్క, లలిత బాయి, రాగప్ప లకు వృద్ధాప్య పెన్షన్ లను వారి ఇంటి వద్దకే వెళ్లి అందజేసిన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా గారు**

# 4 యంత్రాలు 8 గంటల పాటు నిరంతరం డబ్బులు లెక్కిస్తున్నాయి, బంగ్లాలో అలీబాబా గుహను చూసి ED అధికారులు షాక్ అయ్యారు




పదవీ విరమణ తర్వాత మళ్ళీ పెద్ద బాధ్యత ఐఏఎస్ అధికారి సంజీవ్ హన్స్ కేసులో, ఈడీ కొంతమంది అధికారులపై దాడులు చేసింది. ఈ దాడి సంచలనం సృష్టించిందని సమాచారం వెలువడింది. ఆ అధికారి బంగ్లాలో చాలా ఉన్నాయి. నగదు దొరికినప్పుడు, నోట్లను లెక్కించడానికి నాలుగు యంత్రాలను ఆదేశించాల్సి వచ్చింది. నోట్ల లెక్కింపు 8 గంటల పాటు నిరంతరం కొనసాగింది. 11 కోట్ల విలువైన నగదును స్వాధీనం చేసుకున్నారు. నిర్మాణ శాఖ చీఫ్ ఇంజనీర్ తరిణి దాస్ నివాసంలో పలు దాడుల్లో రూ. 11 కోట్లకు పైగా నగదు స్వాధీనం చేసుకున్నారు. దాస్ ఇంట్లోనే కాదు, అతని బంధువుల వద్ద కూడా దాడి జరిగింది. ఈ అధికారులు ప్రభుత్వ టెండర్లను తారుమారు చేశారని ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఐఏఎస్ అధికారి సంజీవ్ హన్స్ కు సంబంధించిన కేసులో ఈడీ ఈ చర్య తీసుకుందని చెప్పబడింది. టెండర్ స్కామ్‌కు సంబంధించి ED బృందం చర్యలు తీసుకుంటోంది. ఈ సంఘటన పటాన్‌లోని సీనియర్ అధికారులలో భయాందోళనలను రేకెత్తించింది. ఇందులో ఇంకా చాలా మంది పాల్గొనే అవకాశం ఉంది. అందువల్ల, ED బృందం ప్రతి అంశాన్ని నిశితంగా పరిశీలిస్తోంది. పదవీ విరమణ తర్వాత మళ్ళీ పెద్ద బాధ్యత తరిణి దాస్ అక్టోబర్ 31, 2024న చీఫ్ ఇంజనీర్ పదవి నుండి పదవీ విరమణ చేశారు. కానీ పదవీ విరమణ చేసిన మరుసటి నెలలోనే, ఆయన రెండేళ్ల ఒప్పందంపై అదే పదవికి తిరిగి నియమితులయ్యారు. దీనితో పాటు, అతనికి భవన నిర్మాణ సంస్థలో చీఫ్ జనరల్ మేనేజర్‌గా అదనపు బాధ్యతలు కూడా ఇచ్చారు. ఈ కేసులో రాష్ట్రంలోని పలువురు సీనియర్ అధికారులు ప్రమేయం ఉండే అవకాశం ఉందని, ఇందులో అనేక ముఖ్యమైన విషయాలు వెల్లడయ్యే అవకాశం ఉందని వర్గాలు వ్యక్తం చేశాయి. పాట్నాలోని ఒక ఉన్నత ప్రాంతంలోని బంగ్లాలో బినామీ ఆస్తి ఉందని EDకి సమాచారం అందింది. ఆ తర్వాత, ED ఈ చర్య తీసుకుంది. ఈడీ బంగ్లాపై దాడి చేసినప్పుడు, అధికారులు ఆ దృశ్యాన్ని చూసి షాక్ అయ్యారు. అధికారులు పెద్ద ఎత్తున నోట్లను కనుగొన్నారు.

# ఎమ్మిగనూరు నియోజకవర్గంలోని మూడు మండలాలను కరవు మండలాలుగా ప్రకటించాలి - గడ్డం నారాయణరెడ్డి

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్**

ఎమ్మిగనూరు మండల పరిధిలో రబీ సీజన్‌లో ప్రభుత్వం ప్రకటించిన కరవు మండలాల జాబితాలో ఎమ్మిగనూరు నియోజకవర్గంలోని ఎమ్మిగనూరు రూరల్, గోనెగండ్ల, నందవరం మండలాలను కూడా కరవు మండలాలుగా గుర్తించాలని వైయస్సార్సీపీ రాష్ట్ర రైతు విభాగం అధికార ప్రతినిధి గడ్డం నారాయణరెడ్డి డిమాండ్ చేశారు. కర్నూలు జిల్లాలో మొత్తం 9 మండలాలను కరవు మండలాలుగా ప్రభుత్వం గుర్తించింది. అయితే, ఎమ్మిగనూరు నియోజకవర్గంలో ఉన్న మూడు మండలాలను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోకపోవడం తీవ్ర అన్యాయమని ఆయన పేర్కొన్నారు. కర్నూలు జిల్లాలో 2024-25 రబీ సీజన్‌లో కరవు ప్రభావిత మండలాల జాబితాలో ఆస్పిరి, కల్లూరు, కర్నూలు రూరల్, కర్నూలు అర్బన్, మద్దికెర, ఓర్వకల్లు, గూడూరు, కోడుమూరు, వెల్దుర్తి మండలాలు చేర్చబడ్డాయి. అయితే, "ఎమ్మిగనూరు రూరల్, గోనెగండ్ల, నందవరం మండలాలు" ఈ జాబితాలో లేకపోవడం తీవ్ర అసంతృప్తికి దారి తీస్తోంది. ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి వల్ల అక్కడి రైతులు మరింత ఇబ్బందులకు గురవుతున్నారు. రైతుల పరిస్థితి దయనీయంగా మారింది ఈ మూడు మండలాల్లో వరుసగా వర్షాభావ పరిస్థితులు కొనసాగుతున్నాయి. తగిన వర్షపాతం లేకపోవడంతో



రైతుల పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. ముఖ్యంగా పత్తి, మొక్కజొన్న, చిరుధాన్యాలు, వేరుశెనగ, మరియు ఇతర ప్రధాన పంటలు పూర్తిగా నష్టపోయాయి. సాగునీటి కొరత తీవ్రంగా ఉంది. పైగా, ఈ ప్రాంతాల్లో భూగర్భజలాలు కూడా క్షీణించడంతో తాగునీటి సమస్య మరింత తీవ్రమైంది. రైతులు భూమిని సాగు చేసుకునే పరిస్థితి లేక పంటలు వేసే ధైర్యం చేయలేకపోతున్నారు. సాగునీటి ఎద్దడితో వ్యవసాయ కార్మికులకు ఉపాధి లేకుండా పోయింది. వలసలు పెరిగే పరిస్థితి ఏర్పడుతోంది. నష్టపోయిన రైతులకు తక్షణ న్యాయం చేయాలి కరవు మండలాలుగా గుర్తింపు లభిస్తే, రైతులకు రుణ మాఫీ, ఉచిత విత్తనాలు, ఎరువులు, ఉపశమన చర్యలు లభించేందుకు అవకాశం ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి, ఎమ్మిగనూరు రూరల్, గోనెగండ్ల, నందవరం మండలాలను కరవు మండలాలుగా ప్రకటించాలని గడ్డం నారాయణరెడ్డి డిమాండ్ చేశారు. కరవు మండలాలుగా గుర్తించేందుకు ప్రభుత్వ అధికారులు వెంటనే ఈ ప్రాంతాల్లో పర్యటించి వాస్తవ పరిస్థితిని అంచనా వేయాలని ఆయన సూచించారు. ప్రభుత్వం తక్షణమే స్పందించాలి రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రాధాన్యత కావాలి. ప్రభుత్వం వెంటనే స్పందించి ఈ మూడు మండలాలను కరవు మండలాలుగా ప్రకటించాలి. నష్టపోయిన రైతులకు న్యాయమైన పరిహారం అందించాలి. కరవు ప్రభావిత ప్రాంతాల్లో తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక పథకాలు తీసుకురావాలి. అంతేగాక, ఈ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకాన్ని పూర్తి స్థాయిలో అమలు చేసి గ్రామీణ కార్మికులకు ఉపాధిని కల్పించాలి. ప్రభుత్వం వెంటనే ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకుని తగిన చర్యలు చేపట్టకపోతే, రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమానికి సిద్ధమని గడ్డం నారాయణరెడ్డి హెచ్చరించారు. రైతుల డిమాండ్లను ప్రభుత్వం పట్టించుకోకపోతే, నిరసన కార్యక్రమాలు మరింత ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు.

# కాపీలకు అడ్డాగా చాపిరేవుల ఉన్నత పాఠశాల మారిందాలి

పదవ తరగతి పరీక్షలు ప్రారంభమైన నాటి నుంచి చాపిరేవుల ఉన్నత పాఠశాల కేంద్రంగా పెద్ద చర్చ నడుస్తున్నట్లు తెలుస్తోంది. తెలుగు పరీక్ష మొదటి రోజు విపరీతమైన కాపీలు జరిగాయని తల్లిదండ్రులు పెద్ద చర్చకు దారి తీశారు. తరువాత హిందీ పరీక్ష రోజు స్ట్రిక్ట్ గా ఉంచి మిగిలిన పరీక్షలు అన్నీ కూడా కాపీలు కొట్టే విధంగా ప్రోత్సహిస్తున్నారని మిగతా సెంటర్లలో ఉన్న తల్లిదండ్రులు చర్చించుకుంటున్నారు. కాపీలు కొట్టడానికి అనుమతిస్తే చదివే వారికి, చదవని వారికి తేడా ఎలా తెలుస్తుంది అని తల్లిదండ్రులు విద్యాశాఖ అధికారుల దగ్గర వాపోయినట్టు తెలిసింది. ఈరోజు పదవ తరగతి పరీక్షల ముగింపు పరీక్ష ఉన్నది కావున చాపిరేవుల ఉన్నత పాఠశాల మీద గట్టి నిఘా ఏర్పాటు చేసి కాపీలు జరగకుండా చూసి చదివే విద్యార్థులకు చదవని విద్యార్థులకు తేడా తెలియజేసేలా చేస్తారని తల్లిదండ్రులు కోరుతున్నారు. మరి విద్యాశాఖ అధికారులు తక్షణమే స్పందించి ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.

# ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పేదలకు వరం... మండల అధ్యక్షుడు టి. సుబ్బారావు...

**డుంబ్రిగుడ ఏప్రిల్ ఒకటి (ఉదయం న్యూస్)**



: ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పేదలకు ఓ వరమని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు టి. సుబ్బారావు అన్నారు. మండల కేంద్రంలోని లబ్ధిదారుల ప్రతి ఇంటింటి కెళ్ళి ప్రభుత్వం అందించిన పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతినెల 1వ తేదీనే ఇంటి వద్దకే పింఛన్లు అందజేస్తున్నారని చెప్పారు. ఎన్టీఆర్ భరోసాతో నిరుపేదలకు, నిరస్రాయులకు ఆర్థిక భరోసా చేకూరుతుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. వేసవి పరిస్థితులపై వివరాలను అడుగుతున్న కలెక్టర్ శ్రీధర్

# తెలుగు రాష్ట్రాల్లో వడ గాడ్పులు!

**న్యూఢిల్లీ:** దేశంలో ఈసారి ఏప్రిల్ నుంచి జూన్ వరకు దేశంలోని పశ్చిమ, తూర్పు ప్రాంతాలు మినహా చాలా చోట్ల సాధారణ స్థాయి కంటే అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతాయని, వాయువ్య, మధ్య, తూర్పు ప్రాంతాల్లో ఎక్కువ రోజులపాటు- వడగాడ్పులు వీస్తాయని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. ఈ సారి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తోపాటు- పలు రాష్ట్రాల్లో సాధారణ స్థాయికి మించి 2 నుంచి 4 రోజులపాటు- తీవ్రమైన వడగాడ్పులు వీచే అవకాశం ఉన్నదని స్పష్టం చేసింది. మంగళవారం నుంచి శుక్రవారం వరకు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని, గరిష్ఠ ఉష్ణోగ్రతలు 2 నుంచి 3 డిగ్రీలు తగ్గుతాయని ఐఎండీ తెలిపింది. శనివారం ఉత్తరాంధ్రలో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశముంది. ప్రస్తుత వేసవిలో ఏప్రిల్-జూన్ మధ్య ఎండలు సాధారణం కంటే ఎక్కువగా ఉంటాయని భారత వాతావరణ విభాగం ఐఎండీ అంచనా వేస్తోంది. మధ్య, తూర్పు ప్రాంతాల్లో, వాయవ్య రాష్ట్రాల్లో క్కువరోజులు వడగాలులు వీస్తాయని హెచ్చరించింది. ఎక్కువ ప్రాంతాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణ స్థాయికి మించి నమోదవుతాయని, కనిష్ఠ ఉష్ణోగ్రతలు కూడా పలుచోట్ల సాధారణం కంటే ఎక్కువగా ఉంటాయని ఐఎండీ తెలిపింది. రాబోయే మూడు నెలలపాటు- అనేక ప్రాంతాల్లో సాధారణం కంటే రెండు నుంచి నాలుగు రోజులు ఎక్కువగా వడగాలులు వీస్తాయని తెలిపింది. మామూలుగానే ఎప్రిల్, నెలల్లో వడగాలులు నమోదవుతుంటాయి. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, రాజస్థాన్, ఉత్తర్‌ప్రదేశ్, హరియాణా, బిహార్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో సాధారణం కంటే ఎక్కువగా వడగాలుల రోజులు కొనసాగే అవకాశం ఉంది. ముఖ్యంగా ఏప్రిల్‌లో దేశంలో చాలా ప్రాంతాల్లో ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదవుతాయని ఐఎండి తెలిపింది. ఎపిలో దాదాపు అన్ని జిల్లాల్లోనూ వడగాలుల తీవ్రత అధికంగా ఉంటుందని ప్రకటించింది. సోమవారం నంద్యాల జిల్లా గోస్పాడులో 40.3, కర్నూలు జిల్లా కమ్మరచేడులో 40.2, అనంతపురం జిల్లా నాగసముద్రంలో 40 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మరోవైపు ఉపరితల ఆవర్తనం, ద్రోణి ప్రభావంతో వేడి, ఉక్కపోత నుంచి ప్రజలకు కొంత ఉపశమనం లభించనుంది.

# తిరుపతి కోదండరామస్వామి బ్రహ్మోత్సవాలు

తిరుపతి: తిరుపతి శ్రీ కోదండరామస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా 6వ రోజు మంగళవారం ఉదయం 8 గంటలకు స్వామివారు హనుమంత వాహనంపై అభయమిచ్చారు. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. త్రేతాయుగంలో రామభక్తునిగా, భగవద్భక్తులలో అగ్రగణ్యుడుగా ప్రసిద్ధిగాంచిన వాడు హనుంతుడు. రాముడు భక్తాగ్రగణ్యుడైన హనుమకు ఆత్మతత్వాన్ని బోధించినట్లు- ప్రాచీన వాఙ్మయం నుండి తెలుస్తోంది. హనుమంతుడు తనను సేవించే భక్తులకు ఆత్మోన్నతిని ప్రసాదిస్తున్నాడు. శ్రీ వైష్ణవ సాంప్రదాయంలో హనుమద్వాహన సేవను సిరియ తిరువడిగా కీర్తిస్తారు. అనంతరం ఉదయం 10.30 గంటలకు శ్రీ సీతా లక్ష్మణ సమేత శ్రీరామచంద్ర మూర్తి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం వేడుకగా నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, పసుపు, కొబ్బరినీళ్లు, చందనంలతో అభిషేకం చేశారు. వాహనసేవలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్ద జీయర్ స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్న జీయర్ స్వామి, డెప్యూటీ ఈవో నాగరత్న, ఏఈవో రవి, సూపరింటెండెంట్ మునిశంకర్, టెంపుల్ ఇన్స్పెక్టర్లు సురేష్, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## 5 శతాబ్దాల నుంచి అగ్రవర్ణాలకే
# సింగిల్ విండో ఛైర్మన్ పీఠమా?

**ఉదయం న్యూస్ :-**



నంద్యాల జిల్లా నందికొట్కూరు మండలం బ్రాహ్మణ కొట్కూర్ గ్రామంలో అగ్రికల్చర్ సొసైటీ పుట్టుక ఐదు శతాబ్దాల నుంచి నేటి వరకు 23 కుటుంబాలు గల అగ్రవర్ణాలకే తప్ప వేల, సంఖ్యలో కలిగిన బీసీ ఎస్సీ ,మైనార్టీలకు గాని పీఠం దక్కలేదు. ఒక ప్రక్క సామాజిక న్యాయం అధినాయకులు చెపుతున్నారే గాని, అమలుకు ఆమడ దూరంలో ఉన్నారు. బీసీ అయితేనేమి, ఎస్సీ అయితేనేమి ,అత్యధిక విద్యకలవారు అలాగే వ్యవసాయం గురించి కష్టనష్టాల అవగాహన కలిగిన వారు ఎందరో కలరు. నేటి ప్రభుత్వమైనా సామాజిక న్యాయాన్ని పాటించి బడుగు బలహీన వర్గాల వారికి సింగిల్ విండో ఛైర్మన్ పీఠం ఎక్కిస్తారని గ్రామ ప్రజలు కోరుచున్నారు. గ్రామంలో చాలామంది యువ నాయకులు మాకు ఓట్ల కొరకే వినియోగిస్తున్నారు. కానీ ఎలాంటి నామినేటెడ్ పదవులు ఇవ్వడం లేదని గ్రామ బడుగు బహీనవర్గాల వారు వాపోతున్నారు.

# సంక్షేమం పేరుతో.. దివాళా తీయిస్తే ఎలా !

సంక్షేమం పేరుతో ఉచిత పథకాలు అమలు చేయమని చెప్పిందెవరు..ఉచిత బియ్యాలు, ఉచిత పందేరాలు... 58 ఏళ్లకే పెన్షన్లు...రాజకీయ నాయకులకు జీతభత్యాలు..ఇవన్నీ ఎవరి కోసం..ప్రజలు కట్టిన పన్నులతో పాటన చేయాల్సిన నేతలు రాష్ట్రాలను దివాళా తీయించేస్తున్నారు. అభివృద్ధి అంటే పెన్షన్లు పంచడం, సన్నబియ్యం పంచడం ఇదేనా..ఇవన్నీ నిలదీయడానికి ప్రజలంతా సిద్ధం కావాలి. ఎపి కావచ్చు.. తెలంగాణ కావచ్చు....ధరల గురించి మాట్లాడరు. అభివృద్ధి గురించి మాట్లాడరు. వారి సెక్యూరిటీ, ఆకాశ హర్మ్యాలను నిర్మించుకోవడం...ప్రజల డబ్బుతో సోకులు చేసుకోవడం ఇదా పాలన అంటే..అన్నది ప్రజలంతా ఆలోచించాలి. జగన్ తన హయాంలో రాజధాని, పోలవరం నిర్మాణాలను పక్కన పెట్టారు. విశాఖ భీమిలి దగ్గర మాత్రం అద్భుత సౌధాలను నిర్మించుకున్నారు. దీనికి నాటి పాలకులు నేటికీ సమర్థించు కుంటున్నారు. ఇంతకన్నా దౌర్భాగ్యం ఉండదు. ఇలాంటి పాలకులు అవసరమా అని ఆలోచన చేయాలి. రాష్ట్రాలను అప్పుల్లో కూరుకు పోయేలా చేసి...దివాళా తీయించిన నేతలు నీతి వాక్యాలు పలుకుతున్నారు. అభివృద్ధి చేశామని గొప్పులు చెప్పుకుంటున్నారు. సకాలంలో ధాన్యం కొనుగోళ్లు చేయరు. మిర్చి పండితే కొనుగోలు చేయలేరు. విద్యుత్, వైద్యం, విద్యారంగాలను పటిషంట చేయరు. ఇవన్నీ మరచి పందేరాలు చేస్తున్న ...వీరా మన పాలకులు ..అయినందుకు సిగ్గు పడాలి. ఇక తాజాగా హైదరాబాద్ సెంట్రల్ వర్సిటీకి చెందిన 400 ఎకరాల భూమిని నిస్సిగ్గుగా అమ్మాలనుకోవడం రేవంత్ ప్రభుత్వ దివాళాకోరు విధానం కాక మరోటి కాదు. పెన్షన్లు, ఉచిత బస్సు, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్లు వంటి పథకాలు ఎవరు అడిగారు. ఇవ్వడానికి డబ్బులు ఉన్నాయో లేదో ఆలోచించకుండా ఇష్టారీతిన హామీలు ఇచ్చి ఇప్పుడు భూములు, ఆస్తులు తెగనమ్మితే ఎలా. నీతులు పలుకుతున్న గత బిఆర్ఎస్ పాలకులు కూడా ఇంతకన్నా భిన్నంగా చేయలేదు. వారి హయాంలోనూ భూములు అమ్ముకున్నారు. పేదలు ఇళ్లు కొనగలిగేలా పరిస్థితులు ఉంటే మూసీ మురికిలో ఎందుకు నివసిస్తారు. మూసీ సుందరీకరణ పేరుతో వారిని నిర్వాసితులను చేయడం ఎంతవరకు సమంజసం.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ను పంపిణీ చేసిన రామచంద్ర

**కౌతాళం ఉదయం న్యూస్ ::**



4 వార్డ్ ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో వృద్ధులకు వికలాంగులకు అలాగే పెన్షన్ లబ్ధిదారులకు ఎన్డీఏ కూటమి మండల బీజేపీ ప్రధాన కార్యదర్శి రామచంద్ర సచివాలయం సిబ్బందితో కలిసి పెన్షన్ పంపిణీ చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ పెన్షన్ పంపిణీ చేయడం అనేది లబ్ధిదారులకు ఎంతో సంతోషకరమైన విషయమని,గత వైసిపి పాలనలో ఒకటవ తేదీ ఆదివారం వస్తే మూడో తేదీ పెన్షన్ పంచే వాళ్ళని ఇప్పుడు ఆ సమస్య లేకుండా అధికారులకు ఒక్కరోజే ముందే డబ్బులు అందించి పెన్షన్ పంపిణీ చేసి లబ్ధిదారు కళ్ళలో కూటమి ప్రభుత్వం ఆనందం చూస్తుందని మాట్లాడారు.

## ఓరుగల్లు దద్దరిల్లిపోయేలా బీఆర్ఎస్ భారీ బహిరంగ సభ: టార్గెట్ ఫిక్స్

**వరంగల్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



ఏప్రిల్ 27వ తేదీన బీఆర్ఎస్ పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకలు నిర్వహించడానికి పార్టీ నేతలు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. ఏప్రిల్ 27వ తేదీన హన్మకొండ జిల్లాలోని ఎల్కతుర్తి లో పార్టీ సిల్వర్ జూబ్లీ సెలబ్రేషన్స్ కు సన్నాహాలు మొదలుపెట్టారు.ఇక్కడ భారీ బహిరంగ సభ నిర్వహించాలని ఏకాభిప్రాయం వ్యక్తం చేశారు.భారీ బహిరంగ సభకు సిద్ధమవుతున్న బీఆర్ఎస్భారీ బహిరంగ సభ నిర్వహించి కొత్త ఉత్సాహంతో ప్రజాక్షేత్రంలోకి వెళ్లాలని గులాబీ అధినేత కెసిఆర్ నిర్ణయించిన క్రమంలో భారీ బహిరంగ సభకు ఇప్పటి నుంచే ఏర్పాట్లకు శ్రీకారం చుట్టారు. మొత్తం సభకు ఇతర అవసరాలకు దాదాపు 1200 ఎకరాల వరకు అవసరమని అంచనా వేస్తున్న బీఆర్ఎస్ పార్టీ నేతలు రూట్ మ్యాప్ తో పాటు సభ నిర్వహణ స్థలాన్ని ఇటీవల పరిశీలించారు.పది లక్షల జన సమీకరణ లక్ష్యంబీఆర్ఎస్ పార్టీ నేతలు పెద్ది సుదర్శన్ రెడ్డి, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, దాస్యం వినయ్ భాస్కర్, వొడితెల సతీష్ బాబు తదితరులు ఇప్పటికే సభా స్థలాన్ని పరిశీలించారు. అధినేత ఆదేశాలతో జన సమీకరణ పైన దృష్టి పెట్టిన నేతలు.

## BRSV వనపర్తి డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ హేమంత్ ముదిరాజ్‌లి ఆధ్వర్యంలో...

**ఉదయం న్యూస్ వనపర్తి**



వనపర్తి జిల్లా కేంద్రం అంబేద్కర్ చౌరస్తా లో రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దగ్నం చేయడం జరిగింది హేమంత్ ముదిరాజ్ మాట్లాడుతూ ఇందిరమ్మ ప్రజాపాలన పేరుతో HCU క్యాంపస్ లోని 400ఎకరాల బయో డైవర్సిటీ స్థలాన్ని బుల్ డోజర్లు మట్టికరిపిస్తున్నాయి హైదరాబాద్ కు పశ్చిమ కంఠం అయనటువంటి కంచ గచ్చిబౌలి లోని 400వందల ఎకరాల ప్రకృతి హరితహారాన్ని నాశనం చేసే విధంగా సీఎం రేవంత్ రెడ్డి అరాచకానికి వొడిగొట్టాడు.ఇది తప్పు అని ప్రశ్నిస్తున్న విద్యార్థుల పైన విషం కక్కే విధంగా పోలీసులు చేత దాడులు చేపిస్తూ అక్రమ కేసులు బానాయిస్తూ హరిగోస పుట్టించుకుంటున్నాడు.మా BRS రాష్ట్ర నాయకత్వం మరియు %BRSV% రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు మీ గాంధీ భవనాన్ని మరియు మీ సీఎం నివాసాన్ని కొన్నివేల మంది విద్యార్థులతో నలమొబ్బు కమినట్టు కమేస్తం, మా నిరసన ఆవేదనల చినుకులతో నిను ముంచేస్తాం కబర్దార్ గుర్తుపెట్టుకో దగాకోరు రేవంతరెడ్డి ఇది మా విద్యార్థుల, రైతుల, నిరుద్యోగుల, భవిష్యత్తు గురించి ఆలోచించి చేస్తున హెచ్చరిక, మీకు మీ పార్టీకి చరమగీతం రచిస్తున్న ప్రణాళిక.ఈ సందర్భంగా వనపర్తి BRS సోషల్ మీడియా అధ్యక్షులు మాధవరావు సునీల్ వాల్మీకి మాట్లాడుతూ...సీఎం రేవంత్ హైడ్రా పేరిట పేద, సామాన్య ప్రజల మీద బుల్ డోజర్లు పెట్టి వారి ఇండ్లు కూలగొట్టి, లగచర్ల లో రైతుల భూములను అక్రమంగా లాక్కొని ఇప్పుడు HCU లోని 400వందల ఎకరాల యూనివర్సిటీ భూమి మీద అమ్మాలని అర్ధరాత్రి జేసీబీ లు పంపడం దుర్మార్గ చర్య. యూనివర్సిటీ భూముల రక్షణ కొరకు పోరాడుతున్న HCU విద్యార్థుల మీద ఆయుధాలు ఉన్నాయి అనే నెపం మోపి పోలీసులు పెట్టిన కేసులు ఎత్తి వేయాలి, దీనిని విద్యార్థుల పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నాము.ఈ మధ్యనే వనపర్తి కి వచ్చిన సీఎం గారు అబద్ధాలా వెయ్యి కోట్ల అభివృద్ధి కి శంకుస్థాపన లు చేసి సీఎంఓ వ్యవస్థ ద్వారా ప్రజలను తప్పుదోవ పట్టించారు HCU భూమలను విద్యార్థులు ప్రజలందరం కలసి కాపాడుకోవాల్సిన బాధ్యత ఉంది అని చెప్పడం జరిగింది.ఈ నిరసన కార్యక్రమం లో BRSV టౌన్ నాయకులు కావలి భాను ప్రకాష్, శివ యాదవ్, కార్తీక్, బిఆర్ఎస్ SC సెల్ జిల్లా నాయకులు సురేష్, బిఆర్ఎస్ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి మోహన్ యాదవ్, వనపర్తి పట్టణ యూత్ ఉపాధ్యక్షులు గొర్ల ప్రేమ్ కుమార్, నవీన్ కుమార్, మార్కెట్ డైరెక్టర్ యుగేందర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ శేఖర్,మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ డేగ మహేశ్వర్ రెడ్డి, వనపర్తి మైనార్టీ అధ్యక్షులు జోహెబ్ హుస్సేన్, మండల యూత్ అధ్యక్షుడు చిట్యాల రాము, సీనియర్ నాయకులు సుగురు రామస్వామి, విజయ్, ఏర్పుల మహేష్, తోట శీను.

## రాష్ట్ర మంత్రి శ్రీ నారా లోకేష్, రిలయన్స్ ప్రతినిధులు శ్రీ అనంత్ అంబానీ లు జిల్లాకు రాక నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లు

**ఉదయం, కనిగిరి - ప్రతినిధి**



ప్రకాశం జిల్లా, పిసి పల్లి మండలం, దివాకరపల్లె గ్రామం వద్ద ఏర్పాటు చేయనున్న రిలయన్స్ సీబీజీ ప్లాంట్ భూమి పూజ కార్యక్రమానికి ఈ నెల 2న రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్, రిలయన్స్ ప్రతినిధులు అనంత్ అంబానీ తదితరులు విచ్చేయుచున్న సందర్భంగా ముందస్తుగా భద్రతా ఏర్పాట్లను జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఐపియస్ మరియు జిల్లా అధికారులు పరిశీలించారు. ఆనంతరం పర్యటన నిమిత్తం నియమించిన ప్రత్యేక అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి అధికారులకు పలు సూచనలు తెలియచేశారు.హెలిప్యాడ్ ప్రదేశం, సభాస్థలంలో డయాస్, బ్యారికేడింగ్, విఐపి మరియు జనరల్ పబ్లిక్ పార్కింగ్, చుట్టు ఉన్న ప్రాంతములను క్షుణ్ణంగా పరిశీలించి అక్కడ జరుగుతున్న అన్ని ఏర్పాట్లను సమీక్షించారు. చుట్టూ ఉన్న ప్రదేశమును డ్రోన్ కెమెరాతో జిల్లా ఎస్పీ క్షుణ్ణంగా పరిశీలించి, డ్రోన్ కెమెరాలతో నిఘా ఉంచాలన్నారు. ఇంకా తీసుకోవాల్సిన ప్రత్యేక చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు.అనంతరం ఎస్పీ వీఐపీల వాహనాల రాక, సభా స్థలంలో డయాస్, పార్కింగ్ ఏరియా, హెలిప్యాడ్ నుంచి డయాస్ వరకు ఉన్న రూట్ ను, స్టాల్స్ ప్రదేశమును క్షుణ్ణంగా పరిశీలించి, మంత్రి పర్యటన సజావుగా జరిగేలా భద్రతా మరియు బందోబస్త్ ఏర్పాట్లు చేయాలని పోలీస్ అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. మంత్రి నారా లోకేష్ వచ్చే ప్రదేశం, వెళ్ళే ప్రదేశం లో ఎప్పటికప్పుడు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా అత్యంత పకడ్బందీగా భద్రతా చర్యలు తీసుకుంటున్నామన్నారు. భూమి పూజ కార్యక్రమానికి పూర్తి స్థాయిలో బందోబస్తును ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లా ఎస్పీ వెంట కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ఏఎస్పి (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, దర్శి డిఎస్పీ లక్ష్మి నారాయణ, మార్కాపురం డిఎస్పీ నాగరాజు, కనిగిరి డిఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్, ఏఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు, ఎస్ బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, కనిగిరి సీఐ ఖాజావలి,ఆర్ఐ రమణారెడ్డి, పిసిపల్లి ఎస్సై కోటయ్య మరియు సిబ్బంది ఉన్నారు.

# వడగాలులు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**రాయచోటి ,01: (ఉదయం ప్రతినిధి)**



అన్నమయ్య జిల్లా ప్రజలందరూ వడగాలుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వారే ప్యాకెట్లు అందుబాటులో ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మంగళవారం జిల్లా ప్రజలకు సూచించారు .ప్రజలు మధ్యాహ్నం పూట బయటకు రాకుండా ఉండాలని, పళ్ళ రసం, కొబ్బరినీరు, ఉప్పు కలిపిన నీరు ఎక్కువగా తాగాలని సూచించారు. వడగాలుల నుండి సంరక్షించుకునేందుకు టోపీ ధరించాలని లేదా గొడుగును ఉంచుకోవాలని సూచించారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ప్రజలు ఎక్కువగా తిరిగే చోట్ల ఏర్పాటు చేసే చలివేంద్రాలను వినియోగించుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు. ఏప్రిల్, మే, జూన్ నెలల గ్రామీణ ఉపాధి కల్పన ప్రణాళికలోని పంచ ప్రాధాన్యాలను ప్రజలందరూ వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి జిల్లా ప్రజలకు సూచించారు. రాయచోటి కలెక్టరేట్లోని తన చాంబర్లో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పిడి డ్వామా వెంకటరత్నంతో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద ఏప్రిల్, మే, జూన్ నెలల ఉపాధి కల్పన ప్రణాళికలోని పంచ ప్రాధాన్యాలపై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని గ్రామాల అభివృద్ధిలో భాగంగా అతి ముఖ్యమైన ఐదు అంశాలైన 1) పశువుల నీటి తొట్టెల నిర్మాణం చేపట్టుట, 2) లక్ష్యం మేరకు సేద్యపు నీటి కుంటల నిర్మాణం పూర్తి చేయుట 3) పంట కాలువల పూడిక తీయుట 4) సాగునీటి చెరువుల పూడిక తీయుట 5) సగటు వేతనం రోజుకు కనీసం 300 రూపాయలు ఉండేలా చూడడం అనే ఐదు అంశాలు లక్ష్యంగా ఏప్రిల్, మే, జూన్ నెలల ఉపాధి కల్పన ప్రణాళికను రూపొందించామన్నారు.పశువుల నీటి తొట్టెల నిర్మాణంలో.పశువులకు నీటి తొట్టి పనులను నీటి వసతి ఉన్న ప్రదేశం లో నిర్మించడం, పశువుల రాకపోకలకు మరియు మందగా చేరుటకు అణువుగా ఉన్న ప్రదేశంలో నీటి తొట్టెలను నిర్మించడం, పశువులకు నీటి తొట్టి పనులను ఏప్రిల్ ఒకటవ తేదీన ప్రారంభించడం, ఈ నీటి తొట్టి నిర్మాణ పనులను ఏప్రిల్ 10వ తేదీలోగా పూర్తి చేయడం, తదుపరి పశు పక్షాదులకు నీటి తొట్టి పనులు అందుబాటులోకి తీసుకురావడం ఉంటాయన్నారు. సేద్యపు నీటి కుంటలు కార్యక్రమంలో జిల్లా లేదా మండలంలో సేద్యపు నీటి కుంటలను లక్ష్యం మేరకు పూర్తి చేయడం, కనీసం 20 శాతం కూలీలు సేద్యపు నీటి గుంటల పనులకు హాజరు అగునట్లు చూడడం, త్వరిత గతిన ఇన్ లెట్ అవుట్ లెట్ మరియు సిల్ట్ ట్రాప్ పనులను పూర్తి చేయడం, అవుట్లెట్ పనులకు మెటీరియల్ నిమిత్తం లేకుండా త్వరిత గతిన పూర్తి చేయడం వంటి పనులు ఉంటాయన్నారు.పంట కాలువల పూడిక తీయుట లో భాగంగా. పంట కాలువ పనులకు సంబంధించి అవసరాన్ని బట్టి పనులు చేయించడం, మూడు సంవత్సరాల కాల వ్యవధి పాటించడం, కూలీలకు పూర్తి దినసరి వేతనానికి తగినట్లు మార్కింగ్ ఇచ్చి పని చేయించడం, నీటిపారుదల ఉన్న సమయంలో కాలువ పనులను చేపట్టకుండా ఉండడం, వర్షాకాలం వచ్చే లోపు వంటకాలువ పనులను పూర్తి చేయడం వంటి పనులు ఉంటాయన్నారు. చెరువుల లేదా కుంటలను సమగ్రంగా అభివృద్ధి పరచుటలో భాగంగా విస్తృత స్థాయిలో కూలీలకు పని కల్పించడం, చెరువు లేదా కుంటలను వాటి అసలు సామర్థ్యం ఉండే విధంగా పునరుద్ధరించడం వంటి పనులు చేపట్టనున్నారని పేర్కొన్నారు.గ్రామీణ ఉపాధి హామీ పథకంలో దినసరి వేతనం కనీసం 300 రూపాయలు ఉండేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.అన్నమయ్య జిల్లా ప్రజలందరూ ఈ పంచ ప్రాధాన్యాలను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని సూచించారు.వేసవిలో పశువుల దాహార్తిని తీర్చడానికి గ్రామాలలో నీటి తొట్టెల ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి తెలిపారు.మంగళవారం సంబేపల్లి మండలం నాగిరెడ్డి పల్లెలో పశువుల తాగునీటి తొట్టె నిర్మాణానికి మరియు సేద్యపు నీటి కుంట ఫారం పాండ్ నిర్మాణాలకు భూమి పూజ చేసి పనులను అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ప్రారంభించారు.పాడి రైతుల సమస్యల పరిష్కరించేందుకు, సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోంది.లి
నీటి సంరక్షణ చర్యలు చేపట్టి.భూగర్భ జలాల వృద్ధికి కూడా ప్రభుత్వం విశేష కృషి చేస్తోంది. ఇందులో భాగంగా గ్రామాలలో సేద్యపు నీటి కుంట ఫారం పాండ్లను విస్తృతంగా మంజూరు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.త్వరితగతిన నిర్మాణాలను పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జిల్లా కలెక్టర్ జారీ చేశారు.రైతులు, గ్రామాలలోని ప్రజలందరూ ప్రభుత్వ చర్యలకు సహకరిస్తూ గ్రామాలు అభివృద్ధి బాటలో పయనించేందుకు భాగస్వాములు కావాలి. ఆలాగే ప్రభుత్వ పథకాలను, సంక్షేమ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని కుటుంబాలు అభివృద్ధి చెందాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో డ్వామా పీడీ వెంకటరత్నం, తాసిల్దారు, ఎంపిడీవో, మండల స్థానిక నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం జిల్లాలోని కలకడ మండలంలో కలెక్టర్ పర్యటించారు .గ్రామాలలో భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి రెవెన్యూ అధికారులను ఆదేశించారు.మంగళవారం కలకడ మండలాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. పెండ్లిమర్రి వాండ్ల పల్లెలో సర్వేనెంబర్ 984/4లో ఉన్న 0.04 సెంట్ల భూమిని తన పేరుతో ఆన్లైన్ చేయాలని వై. సుబ్బమ్మ ఇటీవల పిజిఆర్ఎస్ లో దరఖాస్తు సమర్పించారు. ఈ
సందర్భంగా సదరు అంశంపై తాసిల్దారు, రెవెన్యూ సిబ్బందితో కలిసి క్షేత్రస్థాయిలో కలెక్టర్ పర్యటించి, రికార్డులను పరిశీలించి, దరఖాస్తుదారురాలుతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. సదరు భూమి వివాదంలో ఉందని తాసిల్దారు కలెక్టరుకు వివరించారు. ఇరు పార్టీలను పిలిపించి సామరస్యంగా సమస్యను పరిష్కరించాలని తాసిల్దార్ కు కలెక్టర్ సూచించారు. అనంతరం వివిధ అంశాలలో పలు సూచనలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఫణికుమార్, ఆర్ఐ, మండల సర్వేయర్, వీఆర్వో, వీఆర్ఏలు తదితరులు పాల్గొన్నారు.

## ఆప్కాస్ సంస్థను రద్దు చేస్తే కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలి.

### సమస్యల పరిష్కారానికై ఆర్డీఓ కార్యాలయం వద్ద ధర్నా.

**బద్వేలు ఉదయం ప్రతినిధి**




పొరుగు సేవల కార్మికుల కోసం గత వైసిపి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆప్కాస్ సంస్థను రద్దు చేయాలని ఫిబ్రవరి 6వ తేదీ నాడు జరిగిన మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని, ఆప్కాస్ సంస్థను రద్దు చేస్తే ఉద్యోగాలను పర్మినెంట్ చేయాలని తదితర సమస్యల పరిష్కారానికై బద్వేల్ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పాత మున్సిపల్ కార్యాలయం నుండి ప్రదర్శనగా వెళ్లి రెవిన్యూ డివిజనల్ అధికారి వారి కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి అనంతరం ఏవో గారికి వినతి పత్రం సమర్పించడం జరిగింది.ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షులు కాలువ నాగేంద్రబాబు మాట్లాడుతూ 2025 ఫిబ్రవరి 6వ తేదీ నాడు జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ఆప్కాస్ సంస్థను రద్దు పరచి ఆ స్థానంలో ప్రైవేటు ఏజెన్సీలను ప్రవేశపెడతామని నిర్ణయించడంతో ఆప్కాస్ లో ఉన్న పొరుగు సేవల కార్మికులందరిలోనూ తీవ్ర భయాందోళన నెలకొన్నదని, ఆప్కాస్ ను రద్దు చేస్తే తిరిగి దళారీ వ్యవస్థ రంగంలోకి వస్తుందని,ఉద్యోగాలకు భద్రత లేకుండా పోయే ప్రమాదం ఏర్పడుతుందని, పొరుగు సేవల కార్మికుల్లో నెలకొన్న భయాందోళనలను తొలగించి ఉద్యోగ భద్రత, భరోసా కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని, ఆప్కాస్ ఏర్పాటు కాకముందు మున్సిపాలిటీ రంగంలో ప్రతి సెక్షన్ కి దళారీ వ్యవస్థ కొనసాగేదని, జీత భత్యాల చెల్లింపు దళారీల దయాదాక్షిణ్యాల మీద ఆధారపడి ఉండేదని, ప్రతి నెల జీతాలు చెల్లించేవారు కాదని,ఐదు నుండి ఆరు నెలలు జీతాలు బకాయిలు పెట్టేవారని,జీతాలలో కూడా పెద్ద ఎత్తున కోతలు విధించి కార్మికులను దగా చేసేవారని, కార్మికుల బ్యాంకు పాస్ పుస్తకాలు కూడా ప్రైవేట్ ఏజెన్సీ నిర్వాహకుల దగ్గరే పెట్టుకుని కార్మికులను వేధించేవారని,
ఆప్కాస్ వ్యవస్థ ఏర్పాటు వల్ల వీటన్నిటికీ చెల్లు చీటీ జరిగిందని, గత వైసిపి ప్రభుత్వం దళారీ వ్యవస్థను రద్దుచేసి, దళారీ వ్యవస్థ స్థానంలో ప్రభుత్వమే మధ్యవర్తి పాత్ర పోషించే ఆప్కాస్ వ్యవస్థను తెచ్చిపెట్టింది.

## పాడి పశువుల తొట్ల నిర్మాణానికి భూమి పూజ

### పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయకులు.

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



తుగ్గలి మండల పరిధిలోని గల పలు గ్రామపంచాయతీల యందు పాడి పశువుల త్రాగునీటి సంరక్షణ కొరకు తొట్ల నిర్మాణానికి టిడిపి నాయకులు భూమి పూజ చేశారు.మంగళవారం రోజున పత్తికొండ శాసనసభ్యులు కేజీ శ్యాంబాబు ఆదేశాల మేరకు ముందుగా తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు సచివాలయ సిబ్బంది లబ్ధిదారులకు పింఛన్లను పంపిణీ చేశారు.అనంతరం రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకంలో భాగంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పాడి పశువుల తొట్ల నిర్మాణానికి తెలుగుదేశం పార్టీ నాయకులు ఉపాధి హామీ సిబ్బంది మరియు అధికారుల ఆధ్వర్యంలో భూమి పూజను నిర్వహించారు.తుగ్గలి మండల పరిధిలోని గల రాంపురం గ్రామం నందు మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా పశువుల నీటి తొట్టి భూమి పూజ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు వెంకట్రాముడు చౌదరి,గ్రామ సర్పంచ్ కమల్ భాష,భీమలింగప్ప,మల్లయ్య ఫీల్డ్ అసిస్టెంట్ ఇస్మాయిల్,గోవిందు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా రామకొండ గ్రామం నందు పంచాయతీ కార్యదర్శి ముంతాజ్ బేగం పర్యవేక్షణలో ఫీల్డ్ అసిస్టెంట్ నాగరాజు ఆధ్వర్యంలో టిడిపి నాయకులు నీటి తొట్టికి భూమి పూజలు నిర్వహించారు. అదేవిధంగా రాంపల్లి గ్రామపంచాయతీ నందు పంచాయతీ కార్యదర్శి పులి రాజు పర్యవేక్షణలో ఫీల్డ్ అసిస్టెంట్ హేమాద్రి నాయుడు ఆధ్వర్యంలో మండల కన్వీనర్ తిరుపాల్ నాయుడు,మాజీ ఎంపీటీసీ శ్రీనివాసులు తదితర గ్రామ టిడిపి నాయకుల ఆధ్వర్యంలో నీటి తొట్టేకు భూమి పూజలు నిర్వహించారు. అదేవిధంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా మండల వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు సచివాలయ సిబ్బందితో కలిసి పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లను పంపిణీ చేశారు.

## కాపీలకు అడ్డాగా చాపిరేవుల ఉన్నత పాఠశాల మారిందా

### బాగా రాసిన విద్యార్థుల దగ్గర్నుంచి బుక్లెట్స్ ఇచ్చి మరీ కాపీలు కోట్టనిస్తున్నారా

పదవ తరగతి పరీక్షలు ప్రారంభమైన నాటి నుంచి చాపిరేవుల ఉన్నత పాఠశాల కేంద్రంగా పెద్ద చర్చ నడుస్తున్నట్లు తెలుస్తోంది. తెలుగు పరీక్ష మొదటి రోజు విపరీతమైన కాపీలు జరిగాయని తల్లిదండ్రులు పెద్ద చర్చకు దారి తీశారు. తరువాత హిందీ పరీక్ష రోజు స్ట్రిక్ట్ గా ఉంచి మిగిలిన పరీక్షలు అన్నీ కూడా కాపీలు కొట్టే విధంగా ప్రోత్సహిస్తున్నారని మిగతా సెంటర్లలో ఉన్న తల్లిదండ్రులు చర్చించుకుంటున్నారు. కాపీలు కొట్టడానికి అనుమతిస్తే చదివే వారికి, చదవని వారికి తేడా ఎలా తెలుస్తుంది అని తల్లిదండ్రులు విద్యాశాఖ అధికారుల దగ్గర వాపోయినట్టు తెలిసింది. ఈరోజు పదవ తరగతి పరీక్షల ముగింపు పరీక్ష ఉన్నది కావున చాపిరేవుల ఉన్నత పాఠశాల మీద గట్టి నిఘా ఏర్పాటు చేసి కాపీలు జరగకుండా చూసి చదివే విద్యార్థులకు చదవని విద్యార్థులకు తేడా తెలియజేసేలా చేస్తారని తల్లిదండ్రులు కోరుతున్నారు. మరి విద్యాశాఖ అధికారులు తక్షణమే స్పందించి ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.

## వక్ఫ్ బోర్డ్ బిల్లును తక్షణమే నిలిపివేయాలి

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెడుతున్న వక్ఫ్ బోర్డు బిల్లును తక్షణమే నిలిపివేయాలని రాంపురం కొట్టాల ముస్లింలు తెలియజేశారు. సోమవారం రోజున రంజాన్ పర్వదినాన ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించిన అనంతరం కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న వక్ఫ్ బోర్డు బిల్లును తక్షణమే నిలిపివేయాలని వారు నిరసనను వ్యక్తం చేశారు.ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ముస్లింల గురించి పునరాలోచన చేసి తక్షణమే బిల్లును వెనక్కి తీసుకోవాలని ముస్లిం సోదరులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, గ్రామ సర్పంచ్ కమల్ భాష,గ్రామ ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.




# ఏసీలూ పది నిమిషాల్లోనే..

## డెలివరీలు ప్రారంభించిన బ్లింకిట్

క్విక్ కామర్స్ కంపెనీలు తమ వ్యాపారాన్ని మరింత విస్తరిస్తున్నాయి. తొలుత గ్రాసరీకి మాత్రమే పరిమితమైన ఈ కంపెనీలు.. తర్వాత మొబైల్ ఫోన్లు, చిన్న చిన్న ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్లనూ 10 నిమిషాల్లోనే డెలివరీ చేయడం ప్రారంభించాయి. ఇప్పుడు, జొమాటోకు చెందిన క్విక్ కామర్స్ సంస్థ బ్లింకిట్ మరో ముందడుగు వేసింది. ఇకపై ఏసీలనూ పది నిమిషాల్లోనే డెలివరీ చేస్తామని ప్రకటించింది. వేసవిలో ఏసీలకు పెరుగుతున్న డిమాండ్‌ను దృష్ట్యా బ్లింకిట్ ఏసీలను త్వరితగతిన డెలివరీని ప్రారంభించింది. ఇందుకోసం ప్రముఖ ఏసీ తయారీ సంస్థ లాయిడ్‌తో బ్లింకిట్ జట్టుకట్టింది. ఆ కంపెనీకి చెందిన వివిధ రకాల ఏసీలను 10 నిమిషాల్లోనే అందించనున్నట్లు ఆ కంపెనీ సీఈఓ అల్బీందర్ దిండ్సా వెల్లడించారు. ప్రస్తుతానికి దిల్లీ-ఎన్‌సీఆర్‌లో ఏసీల డెలివరీలు ప్రారంభమయ్యాయని, త్వరలో మరిన్ని నగరాలకు విస్తరిస్తామని పేర్కొన్నారు. ఏసీ డెలివరీ అయిన 24 గంటల్లో ఇన్‌స్టలేషన్ సిబ్బంది ఏసీని కోరుకున్న చోట ఫిక్స్ చేస్తారని పేర్కొన్నారు.

# నెమ్మదించిన కీలక రంగాల వృద్ధి

### ఫిబ్రవరిలో 5 నెలల కనిష్ఠానికి

దిల్లీ: ఈ ఏడాది ఫిబ్రవరిలో 8 కీలక మౌలిక రంగాల వృద్ధి నెమ్మదించి, 2.9 శాతానికి పరిమితమైంది. గతేడాది ఇదే నెలలో ఈ రంగాల ఉత్పత్తిలో వృద్ధి 7.1% కావడం గమనార్హం. 2024 సెప్టెంబరులో నమోదైన 2.4% తర్వాత గత నెల గణాంకాలే కనిష్ఠం. అంటే కీలక రంగాల ఉత్పత్తి వృద్ధి 5 నెలల కనిష్ఠ స్థాయికి పడిపోయింది. బొగ్గు, ముడి చమురు, సహజవాయువు, రిఫైనరీ ఉత్పత్తులు, ఎరువులు, ఉక్కు, సిమెంట్, విద్యుత్.. ఈ 8 రంగాలను కీలక మౌలిక రంగాలుగా వ్యవహరిస్తారు. ఈ ఏడాది జనవరిలో ఈ రంగాల ఉత్పత్తిలో 5.1% వృద్ధి ఉంది. ప్రభుత్వం విడుదల చేసిన వివరాల ప్రకారం..

బొగ్గు ఉత్పత్తి వృద్ధి 11.6% నుంచి 1.7 శాతానికి నెమ్మదించింది. రిఫైనరీ ఉత్పత్తుల ఉత్పత్తి వృద్ధి 2.6% నుంచి 0.8 శాతానికి, ఉక్కు ఉత్పత్తి వృద్ధి 9.4% నుంచి 5.6 శాతానికి, విద్యుత్ రంగ ఉత్పత్తి వృద్ధి 7.6% నుంచి 2.8 శాతానికి తగ్గింది. ఎరువుల ఉత్పత్తిలో 10.2% పెరుగుదల ఉండగా.. సిమెంట్ ఉత్పత్తి వృద్ధి 10.5 శాతానికి పెరిగింది.

# వెండీ బంగారమాయె...

## పసిడితో పోటీ పడుతున్న వెండి!




బంగారం ధర పెరుగుతోంది. అంతర్జాతీయంగా నెలకొన్న డిమాండ్ కారణంగా దేశీయంగా రికార్డు గరిష్ఠాలను నమోదు చేస్తోంది. తాజాగా 10 గ్రాముల స్వచ్ఛమైన పసిడి రూ.92 వేల మార్కు దాటడంతో పసిడి కొనుగోళ్లకు వెనకడుగు వేస్తున్నారు వినియోగదారులు. పసిడి పరుగులో చాలా మంది గుర్తించని ఇంకో విషయమేమిటంటే వెండి ధరలూ అదే స్థాయిలో పరుగులు పెడుతున్నాయి. గడిచిన ఏడాదిలో బంగారం, వెండి 37 శాతం మేర పెరగ్గా.. గడిచిన నెలలో బంగారం 6.70 శాతం మేర పెరగ్గా.. వెండి 8.80 శాతం మేర పెరగడం గమనార్హం.

అంతర్జాతీయ మార్కెట్లో ప్రస్తుతం బంగారం ఔన్సు ధర 3,100 డాలర్ల పైబడి ట్రేడవుతోంది. వెండి సైతం ఔన్సు 34 డాలర్ల వద్ద కొనసాగుతోంది. దేశీయంగా వెండి కిలో రూ.1.03 లక్షల వరకు పలుకుతోంది. గతేడాది మే నెలలో ఔన్సు వెండి 32 డాలర్లు పలకగా.. అక్టోబర్‌లో 34 డాలర్లకు పెరిగింది. దీంతో గతేడాది దీపావళి సమయంలోనే వెండి రూ.లక్ష మార్కు దాటింది. అప్పట్లో అందరూ ముక్కున వేలేసుకున్నారు. ఆ తర్వాత డిసెంబర్ నాటికి ఔన్సు 28 డాలర్ల స్థాయికి దిగొచ్చింది. అక్కడి నుంచి మళ్లీ దాదాపు 20 శాతం మేర పెరిగి 34.45 డాలర్ల స్థాయికి చేరింది. 2020లో 16 డాలర్ల వద్ద ఉన్న వెండి.. గడిచిన ఐదేళ్లలో 19.4 శాతం సీఏజీఆర్‌తో దూసుకెళుతోంది.

**ఎందుకు పెరుగుతోంది?**

ద్రవ్యోల్బణాన్ని అధిగమించే పెట్టుబడి సాధనాలుగా బంగారం, వెండికి ఎప్పటినుంచో పేరుంది. ప్రస్తుతం ట్రంప్ మూలంగా నెలకొన్న వాణిజ్య యుద్ధ భయాలు, భౌగోళిక అనిశ్చిత పరిస్థితులు వీటికి డిమాండ్ పెంచుతున్నాయి.

బంగారం మాదిరిగా కాకుండా వెండిని పారిశ్రామిక అవసరాలకూ వినియోగిస్తుండడం మరో కారణం. ముఖ్యంగా ఈవీ, సోలార్ పరిశ్రమల నుంచి వెండికి పెరిగిన డిమాండ్ కారణంగా ఈ లోహం ధర పరుగులు పెడుతోంది.

వెండి డిమాండ్‌కు తగిన సప్లయ్ లేకపోవడమూ మరో కారణమని విశ్లేషకులు చెబుతున్నారు. 2025లో 1.20 బిలియన్ ఔన్సుల వెండి అవసరం అవుతుందన్న అంచనా కాగా.. సప్లయ్ మాత్రం 1.05 బిలియన్ ఔన్సులే ఉంటుందన్న అంచనాలు ఉన్నాయి.

బంగారం, వెండికి ఉన్న అవినాభావ సంబంధం ఏళ్లుగా కొనసాగుతోంది. 1980ల నుంచి అంతర్జాతీయంగా ఔన్సు ధరలో వీటి ధరల మధ్య నిష్పత్తి 70:1గా ఉంది. ప్రస్తుత ధరల ప్రకారం చూస్తే 90:1గా ఉంది. ఈ లెక్కన వెండి ధరలు మరింత పెరిగేందుకు అవకాశం ఉందంటున్నారు నిపుణులు. బంగారం ధర తగ్గినా ఈ నిష్పత్తిని చేరుకునే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు.

మెక్సికో, ఆస్ట్రేలియా, రష్యా, పెరూ వంటి దేశాల్లో వెండి మైనింగ్ జరుగుతోంది. మైనింగ్ కార్యకలాపాలు జోరందుకుంటే వెండి ధరలు దిగొస్తాయని చెబుతున్నారు. వాణిజ్య యుద్ధ భయాలు తగ్గి మళ్లీ స్టాక్ మార్కెట్ల వైపు పెట్టుబడులు మళ్లినా బంగారంతో పాటు వెండి ధరలూ దిగొస్తాయి.

**చరిత్రలో వెండి**

వెండి ధర ఇప్పటి కంటే దాదాపు నాలుగు దశాబ్దాల క్రితమే ఇంకా ఎక్కువగా ఉండేది. 1980 జనవరిలో అత్యధికంగా ఔన్సు 49.95 డాలర్లు పలికింది. ఆ తర్వాత తగ్గుముఖం పట్టింది. మళ్లీ 2011 ఏప్రిల్ నెలలో 47.94 డాలర్లకు చేరింది. అప్పటి ధరలతో పోలిస్తే నేటి ధరలు తక్కువనే చెప్పాలి.

# 'ఎక్స్'ను విక్రయించిన ఎలాన్ మస్క్




వాషింగ్టన్: బిలియనీర్ ఎలాన్‌మస్క్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ప్రముఖ సామాజిక మాధ్యమం 'ఎక్స్'ను విక్రయించినట్లు ప్రకటించారు. అయితే, అది బయటి వ్యక్తులకు కాదట. మస్క్ నేతృత్వంలోని కృత్రిమ మేధ అంకుర సంస్థ 'ఎక్స్‌ఏఐ'కే విక్రయించారు. ఈమేరకు మస్క్ 'ఎక్స్'లో పోస్టు చేశారు. 33 బిలియన్ డాలర్లకు ఎక్స్‌ను అమ్మివేసినట్లు మస్క్ ప్రకటించారు. తాజాగా ఎక్స్‌ఏఐ విలువను 80 బిలియన్ డాలర్లుగా నిర్ధరించారు. ఎక్స్‌ఏఐ అధునాత ఏఐ సామర్థ్యాన్ని, ఎక్స్‌కు అనుసంధానించడం ద్వారా ఉత్తమ ఫలితాలు రాబట్టవచ్చని మస్క్ తన పోస్టులో పేర్కొన్నారు.

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు సలహాదారుగా వ్యవహరిస్తున్న మస్క్.. టెస్లా, స్పేస్‌ఎక్స్ సీఈవోగానూ కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నారు. 2022లో 'ట్విటర్'ను మస్క్ 44 బిలియన్ డాలర్లకు కొనుగోలు చేశారు. అనంతరం దాని పేరును 'ఎక్స్'గా మార్చేశారు. ఎక్స్‌ను సొంతం చేసుకున్న తర్వాత సిబ్బందిని తొలగించడం, ద్వేషపూరిత ప్రసంగాలు అప్పట్లో ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశమయ్యాయి.

చాట్‌జీపీటీకి పోటీగా గతేడాది మస్క్ 'ఎక్స్‌ఏఐ' పేరుతో అంకుర సంస్థను ప్రారంభించారు. "ఎక్స్‌ఏఐ, ఎక్స్ భవిష్యత్‌లు ఒకదానితో ఒకటి ముడిపడి ఉన్నాయి. డేటా మోడల్స్‌ను అనుసంధానం చేయడం ద్వారా మరిన్ని ఉత్తమ ఫలితాలు రాబట్టేందుకు ముందడుగు వేస్తున్నాం. ఎక్స్‌ఏఐ అధునాతన సామర్థ్యం ఎక్స్ పరిధిని మరింత పెంచుతుంది" అని మస్క్ పేర్కొన్నారు. ఈ రెండు సంస్థల కలయిక కోట్లాది మంది ప్రజలకు అత్యద్భుత అనుభూతిని అందిస్తుందని మస్క్ అన్నారు.

# కరీంనగర్‌లో కొత్త శాఖ ప్రారంభం

తమిళనాడు మర్కంటైల్ బ్యాంక్ తన విస్తరణ ప్రణాళికలో భాగంగా వివిధ రాష్ట్రాలలో ఆరు కొత్త శాఖలను ప్రారంభించింది. కొత్తగా ప్రారంభించిన బ్యాంకు శాఖల్లో ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యలో ఒక శాఖ ఉండగా, తెలంగాణ రాష్ట్రంలో కరీంనగర్‌లో కూడా ఒక శాఖ ఉంది. మిగతా నాలుగు కొత్త శాఖలను తమిళనాడు రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసింది. దేశమంతటా సమీప భవిష్యత్తులో మరిన్ని శాఖలను తెరవాలనే ప్రణాళికను కలిగి ఉన్నామని బ్యాంకు మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ సలీ ఎస్ నాయర్ ఈ రోజు(శనివారం) ఒక ప్రకటనలో తెలిపారు. కొత్త శాఖలతో సహా తమిళనాడు మర్కంటైల్ బ్యాంక్..17 రాష్ట్రాలు, నాలుగు కేంద్రపాలిత ప్రాంతాలలో 578 శాఖలు, 12 ప్రాంతీయ కార్యాలయాలను కలిగి ఉందని బ్యాంకు తెలిపింది.




# ఇకపై వాట్సప్ స్టేటస్‌లో సాంగ్ యాడ్ చేయొచ్చు..

తక్షణ సందేశం పంపాలన్నా, ఫొటోలు పంచుకోవాలన్నా వెంటనే గుర్తుకువచ్చే మెసేజింగ్ ప్లాట్‌ఫామ్ వాట్సప్. ఎప్పటికప్పుడు కొత్త ఫీచర్లు, అప్‌డేట్లను అందిస్తూ యూజర్లను ఆశ్చర్యానికి గురిచేస్తుందీ యాప్. తాజాగా మరో కొత్త సదుపాయంతో ముందుకొచ్చింది. స్టేటస్‌లో పాటల్ని జోడించే ఫీచర్‌ని తీసుకొచ్చింది. దీన్ని ఎలా వినియోగించాలంటే?

సాధారణంగా ఇన్‌స్టాగ్రామ్‌లో స్టోరీ అప్‌లోడ్ చేసేటప్పుడు పోస్ట్‌కు తగ్గట్టుగా మనకు నచ్చిన పాటను ఎంచుకొనే సదుపాయం ఉంది. ఇలా తాత్కాలిక మ్యూజిక్ క్లిప్‌లను జోడించే సదుపాయాన్ని వాట్సప్ కూడా ప్రవేశపెట్టింది. అచ్చం ఇన్‌స్టాగ్రామ్‌లానే ఇకపై స్టేటస్‌లో 24 గంటల పాటు వారి ఫొటోలు, టెక్స్ట్, వీడియోలకు పాటలు జోడించొచ్చు. మెసేజింగ్ ప్లాట్‌ఫామ్ ఈ ఫీచర్‌ని ప్రపంచవ్యాప్తంగా విడుదల చేసింది. ఇప్పటికే చాలామంది యూజర్లకు ఈ సదుపాయం అందుబాటులోకి వచ్చింది.

**మ్యూజిక్ యాడ్ ఎలా?**సాధారణంగా వాట్సప్‌లో స్టేటస్ సెలెక్ట్ చేసుకొనే లాగా %కూ౦౦ ర్ఫ్‌బం% ఆప్షన్‌పై క్లిక్ చేసి గ్యాలరీలో మీకు నచ్చిన ఫొటో వీడియో ఏదో ఒకటి సెలెక్ట్ చేసుకోవాలి. ఎంచుకోగానే క్రాప్, స్టిక్కర్, టెక్స్ట్, ఎడిట్ ఆప్షన్లు సాధారణంగా స్క్రీన్‌పై కనిపిస్తాయి. వాటిముందే మ్యూజిక్ ఐకాన్ కొత్తగా దర్శనమిస్తుంది. దాన్ని క్లిక్ చేసి మీకు నచ్చిన పాటను ఎంచుకోవచ్చు. అయితే ఇలా ఫొటో కోసం 15 సెకన్లు, వీడియో కోసం 60 సెకన్ల వరకు పాటను ఎంచుకోవచ్చు. పాట ఎక్కడినుంచి ప్లే కావాలని కోరుకుంటున్నారో అలా అడ్జెస్ట్ చేసుకొనే సదుపాయం కూడా ఉంది.

# తండ్రి కలను నిజం చేసిన కుమార్తె, ఐదేళ్లకు పునఃకలయిక



అప్పుడప్పుడు కొన్ని విషయాలు మన హృదయాలను కదిలిస్తాయి. భావోద్వేగంతో కన్నీళ్లు వచ్చేలా చేస్తాయి. అచ్చం అలాంటి ఒక హృదయాన్ని హత్తుకునే కథని RPG ఎంటర్‌ప్రైజెస్ ఛైర్మన్ హర్ష్ గోయెంకా సోషల్ మీడియా X వేదికగా పంచుకున్నారు. తరచుగా ఆసక్తికరమైన విషయాలను పంచుకునే ఆయన..ఈ కథతో అనేక మందిని కదిలించారు. ఆ విశేషాలేంటో ఇక్కడ చూద్దాం. ఈసారి ఆయన పంచుకున్న కథ భారత వైమానిక దళ మాజీ వింగ్ కమాండర్ అశోక్ కేట్కర్‌ది. ఐదు సంవత్సరాల తర్వాత తన కుమార్తెతో కలిసిన అశోక్ కేట్కర్ జీవితంలో జరిగిన అద్భుతమైన సంఘటన ఇది.

**తండ్రిని కాదని**

ముంబై విమానాశ్రయంలో వీల్‌చైర్‌లో ఉన్న వింగ్ కమాండర్ అశోక్ కేట్కర్ ఢిల్లీకి విమానం ఎక్కాడు. అతను సర్వీసులో ఉన్నప్పుడు అతని రెండు కాళ్లను కోల్పోయాడు. కానీ బాధకరమైన విషయం ఏమిటంటే, అతని కుమార్తె భార్గవితో విడిపోవడం. భార్గవి తన తండ్రిని కాదని పెళ్లి చేసుకుంది. ఆ తరువాత ఐదేళ్ల పాటు ఒకరికొకరు కలుసుకోలే, మాట్లాడుకోలేదు. కానీ అశోక్ కేట్కర్ విమానం ఎక్కిన కొద్ది సేపటికి ఒక ప్రత్యేక సంఘటన జరిగింది.

**ఇద్దరు ఒకరినొకరు**

ఆ క్రమంలో అశోక్‌ని యుద్ధ వీరుడు అని పిలిచి, "సార్, మీ నుంచి దూరంగా ఉంటున్న మీ కుమార్తె భార్గవి ఈ విమానాన్ని నడుపుతోందని ఓ చిన్నారి అన్నాడు. ఇది విన్న అశోక్ ఆశ్చర్యపోయాడు. కొద్ది సేపటి తర్వాత ఆయనకు వెంటనే కన్నీళ్లు వచ్చాయి. ఆ క్షణంలో ఆయన కుమార్తె భార్గవి కాక్‌పిట్ నుంచి బయటకు వచ్చి తన తండ్రికి నమస్కరించి, "నాన్న, మీ కలను నేను నిజం చేశాను" అని చెప్పింది. నేను ఇప్పుడు పైలట్‌నని, ఆ క్రమంలో తండ్రి పాదాలపై పడి, దయచేసి నన్ను క్షమించమని కోరింది. ఈ మాటలు చెప్పిన తరువాత, ఇద్దరు ఒకరినొకరు కౌగిలించుకున్నారు. వారి కళ్లలోను, మనసుల్లోనూ కన్నీళ్ళు నిండిపోయాయి. ఇది చూసిన విమానంలోని ప్రయాణికులు కూడా భావోద్వేగానికి లోనయ్యారు. తండ్రీకూతుళ్ల పునఃకలయికను చూసి వారందరూ సంతోషపడ్డారు. అయితే యుద్ధవీరుడని పిలిచింది మరెవరో కాదు, అతని మనవడే కావడం విశేషం.

**గంటల్లోనే వైరల్**

విమానం దిగగానే అశోక్ కోల్పోయిన ఆనందాన్ని తిరిగి పొందాడు. తన నుంచి విడిపోయిన కుమార్తె తిరిగి వారితో చేరింది. ఇది నిజంగా హృదయ విదారక సంఘటన అని చెబుతూ గోయెంకా సోషల్ మీడియా ఎక్స్ ద్వారా పోస్ట్ చేశారు. హర్ష్ గోయెంకా చేసిన ట్వీట్ కొన్ని గంటల్లోనే వైరల్ అయింది.

ఇది చదివిన

ఓ నెటిజన్ సూపర్ అని పేర్కొన్నాడు. మరొకరు ఈ కథ చాలా అందంగా ఉందన్నారు. ఒక వ్యక్తి "ఇది నిజమేనా?" అని సందేహం వ్యక్తం చేశాడు. మరొకరు ఇది చాలా మంచి కథ అని, డైరెక్టర్ మణిరత్నంకు తెలిస్తే సినిమా తీస్తాడని పేర్కొన్నారు.



# పరగడుపున ఈ జ్యూస్ తాగితే ఈజీగా బరువు తగ్గుతారు..

బరువు తగ్గే విషయంలో చాలా మంది కొన్ని తప్పులు చేస్తుంటారు. సరిగ్గా తినకపోవడం, తక్కువగా తినడం ఇలా చేస్తుంటారు. దీని వల్ల హెల్త్ పాడైపోతుంది. దీని బదులు తింటూనే బరువు తగ్గండి. అందుకోసం విటమిన్స్, మినరల్స్ ఎక్కువగా ఉండి కేలరీలు తక్కువగా ఉండే ఫుడ్‌ని ఎంచుకోండి. అందులో పండ్లు కూడా ముఖ్యమే. వీటితో జ్యూస్ చేసుకుని తాగితే బరువు తగ్గుతారు. అందులో ద్రాక్షరసం కూడా ఒకటి. మరి ఈ జ్యూస్‌ని ఎలా చేయాలి. ఎలా వర్క్ అవుతుందో పూర్తిగా తెలుసుకుందాం.

కావాల్సిన పదార్థాలు.. ద్రాక్ష : అరకప్పు, ఉప్పు : పావు చెంచా, పసుపు : కొద్దిగా అల్లం : చిన్న ముక్క, నిమ్మకాయ : 1, పుదీనా : 15 ఆకులు.

తయారీ విధానం.. ముందుగా ద్రాక్ష పళ్ళని కడగాలి. వీటిపై చాలా కెమికల్స్ ఉంటాయి కాబట్టి, నీటితో బదులు ఓ గిన్నెలో నీరు పోసి పసుపు, ఉప్పు వేసి ద్రాక్ష పళ్ళని పదినిమిషాలు నానబెట్టాలి. తర్వాత వాటిని బాగా కడిగి మిక్సీజార్‌లో వేసి పుదీనా, నిమ్మరసం, అల్లం తురుము, కొద్దిగా ఉప్పు వేసి బాగా గ్రైండ్ చేసి వడకట్టాలి.

ఆ తర్వాత పులుపుని బట్టి కావాల్సినంత నీటిని కలపాలి. దీనికి చక్కెర, తేనె కలపకూడదు. ప్రతిరోజూ కూడా ఖాళీ కడుపుతోనే ఈ డ్రింక్ తాగితే త్వరగా బరువు తగ్గుతారు. బాడీలోని ట్యాక్సిన్స్, వ్యర్థాలను తొలగించి డీటాక్స్ చేయడంలో, బాడీలోని అనవసరమైన కొవ్వు పేరుకుకపోకుండా చేయడంలో ఈ జ్యూస్ హెల్ప్ చేస్తుంది.

ద్రాక్షలోని పోషకాలు.. ద్రాక్షలో చక్కెర ఉంటుంది 100 గ్రాముల ద్రాక్షలో కేవలం 6 గ్రాముల చక్కెర ఉంటుంది. కేలరీలు మాత్రం చాలా తక్కువ. 100 గ్రాముల ద్రాక్షలో 67 నుంచి 71 గ్రాముల కేలరీలు ఉంటాయి. కొవ్వు పదార్థాలు ఉండవు. ఇందులోని పోషకాలు, యాంటీ ఆక్సిడెంట్స్, కరిగే పీచు పదార్థాలన్నీ కూడా బాడీలోని కొవ్వుని కరిగించి బరువుని తగ్గించడంలో హెల్ప్ చేస్తుంది.

బరువు తగ్గించడంలో నిమ్మకాయ.. విటమిన్ సి ఎక్కువగా ఉండే పండ్లలో నిమ్మకాయ ఒకటి. ఇందులో బాడీకి అవసరమైన విటమిన్స్, మినరల్స్, ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. ఇది బాడీలోని కొవ్వుని కరిగించి ఊబకాయాన్ని తగ్గించడంలో హెల్ప్ చేస్తుంది. రోజూ ఓ గ్లాసు నిమ్మరసం తీసుకుంటే బాడీలో జీవక్రియలు పెరిగి శరీర బరువు తగ్గుతుంది. అల్లంలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు కడుపు, ప్రేగుల్లో ఇన్ఫెక్షన్ ప్రమాదాన్ని తగ్గిస్తాయి. చెడు బ్యాక్టీరియాను నాశనం చేస్తాయి. ప్రేగు కదలికలను మెరుగ్గా చేస్తాయి. ఇది బాడీలోని చెడు కొలెస్ట్రాల్‌ని కరిగించి శరీర బరువుని తగ్గించడంలో సాయపడుతుంది. ఊబకాయం, గుండె సమస్యలు ఉన్నవారు అల్లాన్ని ఆహారంలో చేర్చడం ద్వారా గుండె సమస్యల్ని తగ్గించుకోవచ్చు.

పుదీనా నోటితో పాటి బాడీని కూడా రిఫ్రెష్ చేస్తుంది. జీర్ణక్రియని మెరుగ్గా చేస్తుంది. బాడీలో జీవక్రియను పెంచుతుంది. కేలరీలు లేకుండా బరువు తగ్గడానికి సాయపడే ఫుడ్స్‌లో పుదీనా ఒకటి. దీనిని మీ ఫుడ్‌లో చేర్చడం వల్ల స్పీడ్‌గా బరువు తగ్గుతారు. వీటన్నింటి కలయిక వల్ల త్వరగా బరువు తగ్గుతారు.





# పంటి నొప్పిగా ఉందా..













చాలా కారణాల వల్ల కొంతమందికి దంత సమస్యలు, చిగుళ్ళ సమస్యలు ఎదురైతే. ఇందులో నోటి శుభ్రత లేకపోవడం, ముఖ్యంగా రాత్రుళ్ళు భోజనం తర్వాత నోటిని క్లీన్ చేయకపోవడం ఉంటాయి. ఈ కారణాల వల్ల నోటిలోనే బ్యాక్టీరియా పెరిగి దంతాల ఆరోగ్యం పాడవుతుంది. దీంతో భరించలేని నొప్పి కూడా వస్తుంది. అయితే, ఈ నొప్పి అనేది రాత్రుళ్ళు వస్తే ఇబ్బందిగా ఉంటుంది. అలాంటప్పుడు కొన్ని టిప్స్ పాటించొచ్చు. వీటి వల్ల చాలా వరకూ సమస్యని తగ్గించుకోవచ్చు. అవేంటో మరి ఇప్పుడు చూద్దాం.

వెలగపండు.. వెలగపండుని దేవుళ్ళకి ప్రసాదంగా సమర్పిస్తారు. ఈ ఫ్రూట్‌ని సిరప్‌లా చేసి తాగడం మంచిది. ఈ పండులో క్యాన్సర్, మధుమేహం, ఊబకాయం, దంతాలు, చిగుళ్ళ సమస్యలు దూరమవుతాయి. కాబట్టి పంటినొప్పిగా ఉన్నప్పుడు ఈ పండుని తీసుకోండి.

పిప్పర్‌మెంట్ ఆయిల్.. పుదీనా ఆకుల్లో మెంథాల్ అనే సహజ సమ్మేళనం పుష్కలంగా ఉంటుంది. దీనిని వాడడం వల్ల నొప్పి తగ్గుతుంది. దీనిని వాడి సమస్య తగ్గేందుకు ముందుగా కొబ్బరి నూనెలో ఆరు చుక్కల పిప్పరమెంట్ ఆయిల్ కలపండి. ఈ నూనెలో దూదిని ముంచి నొప్పి ఉన్న పంటి రాయండి. ఇలా చేస్తే కచ్చితంగా నొప్పి తగ్గుతుంది.

ఉప్పు నీటితో.. దంతసమస్యల్ని దూరం చేయడంలో ఉప్పు నీరు కూడా కీ రోల్ పోషిస్తాయి. ఇందుకోసం ఓ గ్లాసు గోరువెచ్చని నీటిలో ఓ టీ స్పూన్ ఉప్పు కలపండి. దీనిని నోటిలో వేసుకుని 30 సెకన్ల పాటు పుక్కిలించండి. దీని వల్ల చిగుళ్ళ సమస్యలు దూరమవుతాయి.

నేరేడు పండు.. వీటిని చూడగానే చాలా మందికి నోరూరిపోతుంటుంది. వీటిని తినడం వల్ల ఎన్నో అద్భుత ఆరోగ్య ప్రయోజనాలు అందుతాయి. ముఖ్యంగా నోటి దుర్వాసన దూరమై చిగుళ్ళ ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఈ పండులో విటమిన్ ఎ, సిలు పుష్కలంగా ఉండడం వల్ల నోటి ఆరోగ్యాన్ని కాపాడుతుంది.



అతిమధురం.. దీనిని వాడడం వల్ల మన శరీరంలో ఇమ్యూనిటీ పెరుగుతుంది. ఆయుర్వేద నిపుణుల ప్రకారం తియ్యగా ఉండే ఈ మూలిక పంటి నొప్పి, పొడి దగ్గు, గొంతు నొప్పి, షుగర్ వంటి సమస్యలు దూరమవుతుంది. ఏం చేయాలంటే.. రాత్రి పడుకునే ముందు ఓ గ్లాసు నీటిలో అతి మధురం ముక్కని నానబెట్టి ఉదయాన్నే ఆ నీటితో పుక్కిలించాలి. ఇలా చేయడం వల్ల చిగుళ్లు, దంత సమస్యలు దూరమవుతాయి.

వేపాకులు.. వేప..ఈ అద్భుత మూలిక చాలా చేదుగా ఉంటుంది. ఇది అన్ని విధాలుగా ఆరోగ్యాన్ని కాపాడుతుంది. వేపలో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు పుష్కలంగా ఉంటాయి. ఇవన్నీ కూడా సమస్యలతో పోరాడడానికి హెల్ప్ చేస్తాయి. ఆరోగ్య నిపుణుల ప్రకారం, వేపాకుల్లో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ మైక్రోబియల్ లక్షణాలు, యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలు, యాంటీ వైరల్ లక్షణాలతో నిండి ఉన్నాయి. అందుకే, ఆయుర్వేదంలో దీనిని దంతసమస్యలకి ట్రీట్‌మెంట్‌గా వాడతారు. ఇన్ని ఆరోగ్య గుణాలున్న వేపాకులని కొద్దిగా నమిలి తినాలి. దీని వల్ల దంత, చిగుళ్ళ సమస్యలతో పాటు, నోటి దుర్వాసన కూడా దూరమవుతుంది. అయితే, ఈ టిప్స్ వాడినప్పుడు ఫలితం లేకపోతే వెంటనే డాక్టర్‌ని కలిసి సమస్య గురించి అడిగి ట్రీట్‌మెంట్ తీసుకోవడం ఉత్తమం.

# క్యాన్సర్‌కు చెక్ పెట్టవచ్చు..!

క్యాన్సర్ ప్రాణాంతక వ్యాధి. ప్రపంచవ్యాప్తంగా ఏటా లక్షలాది మంది ప్రాణాలను బలగొంటుంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా చోటుచేసుకుంటున్న మరణాలకు.. రెండవ ప్రధాన కారణం క్యాన్సర్. క్యాన్సర్ మన శరీరంలో ఎక్కడైనా అభివృద్ధి చెందే అవకాశం ఉంది. వంశపారపర్యంగా వచ్చే క్యాన్సర్లు రాకుండా ఆపడం కొంచెం కష్టమే.. జీవనశైలి కారణంగానూ కొన్ని రకాల క్యాన్సర్లు వచ్చే ప్రమాదం ఉంది. మీ లైఫ్‌స్టైల్‌లో మార్పులు చేస్తే ఈ క్యాన్సర్ల నుంచి దూరంగా ఉండొచ్చు. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం, స్మోకింగ్, ఆల్కహాల్‌కు దూరంగా ఉండటం, వ్యాయమం చేయడం వంటి అలవాట్లతో.. క్యాన్సర్ ముప్పును తగ్గించుకోవచ్చు. శరీరంలో క్యాన్సర్ పెరుగుదలను నిరోధించే సామర్థ్యం ఉన్న ఖనిజాలు, విటమిన్ల గురించి ఈ స్టోరీలో చూద్దాం.

ఈ విటమిన్లు శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లుగా పనిచేస్తాయి. ఇవి ఫ్రీరాడికల్స్ వల్ల శరీర















కణాలను రక్షించడానికి సహాయపడతాయి. ఫ్రీ రాడికల్స్ క్యాన్సర్ అభివృద్ధికి దోహద పడతాయి. విటమిన్ సి, ఇ మ్యూటాజెనిసిస్, కార్సినోజెనిసిస్‌ను నిరోధించే సామర్థ్యం ఉంది. ఇవి క్యాన్సర్ కణాల పెరుగుదలను, క్యాన్సర్ కారకం-ప్రేరిత నష్టాన్ని ఆపుతాయి.పండ్లు, సిట్రస్ పండ్లు, క్యారెట్లు, పాలకూర, బ్రకోలీ, నట్స్ వంటి ఆహార పదార్థాలలో ఈ పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి మీ డైట్‌లో ఎక్కవగా చేర్చుకుంటే.. క్యాన్సర్ ముప్పును తగ్గించవచ్చు.

విటమిన్ డి.. రోగనిరోధక వ్యవస్థను మెరుగుపరచడానికి, ఎముకలను బలంగా ఉంచడానికి విటమిన్ డి ముఖ్యం. విటమిన్ డి స్థాయిలు తగినంత ఉంటే.. కొన్ని క్యాన్సర్ల ప్రమాదాన్ని తగ్గించవచ్చని అధ్యయనాలను చెబుతున్నారు. విటమిన్ డి సప్లిమెంట్లను క్రమం తప్పకుండా తీసుకునే వ్యక్తులు మెలనోమా, కొలొరెక్టల్ క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్ వచ్చే ప్రమాదం తక్కువగా ఉందని అధ్యయనాలు కనుగొన్నాయి. విటమిన్ డి తగినంత పొందడానికి రోజూ ఉదయం, సాయంత్రం 10 నిమిషాల పాటు.. సూర్యరశ్మిలో ఉండాలి. సాల్మన్, మారేరెల్ వంటి ఆహారాలను మీ డైట్‌లో చేర్చుకోండి. విటమిన్ కె.. విటమిన్ కె కు క్యాన్సర్ వ్యతిరేక లక్షణాలు ఉంటాయని పరిశోధనలు సూచిస్తున్నాయి. విటమిన్ కె క్యాన్సర్ కణాల పెరుగుదలను నిరోధిస్తాయని అధ్యయనాలు చెబుతున్నాయి. కాలె, పాలకూర వంటి ఆకు కూరల్లో విటమిన్ కె సమృద్ధిగా ఉంటాయి. సెలీనియం ఒక ట్రేస్ మినరల్, ఇది యాంటీఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. మరమ్మత్తులో సెలీ నియం సహాయపడుతుంది. కోక్రాన్‌లో 13 అధ్యయనాల సమీక్షలో, అత్యధిక సెలీనియం తీసుకునే సమూహాలలో 31% క్యాన్సర్ ప్రమాదాన్ని, 45% క్యాన్సర్ మరణాల ప్రమాదాన్ని తగ్గించింది. సెలీనియం బ్రెజిలియన్ గింజలు, సీఫుడ్, కొబ్బరి, తృణధాన్యాలు వంటి ఆహారాలలో సమృద్ధిగా ఉంటుంది. జింక్.. రోగనిరోధక పనితీరు, కణాల పెరుగుదలకు జింక్ అవసరం. జింక్ ఆక్సీకరణ ఒత్తిడిని నియంత్రించడానికి కీలకపాత్ర పోషిస్తాయి. క్యాన్సర్ రాకుండా రక్షిస్తుంది. అయితే, అధిక మోతాదులో జింక్ తీసుకుంటే.. ప్రోస్టేట్ క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉంది. మెగ్నీషియం.. మెగ్నీషియం శరీరంలోని వందలాది జీవరసాయన ప్రతిచర్యలలో పాల్గొంటుంది. మన ఆరోగ్యాన్ని రక్షించడంలో కీలక పాత్ర పోషిస్తుంది.

# తగ్గాలనుకుంటున్నారా..?

వెయిట్ లాస్ జర్నీ సక్సెస్ అవ్వడానికి.. హెల్తీ బ్రేక్‌ఫాస్ట్ పునాది అనొచ్చు. ఉదయాన్నే బ్రేక్‌ఫాస్ట్ చేయడం ఆరోగ్యానికి ఎంతో అవసరం. అది మన శరీరంలో జీవక్రియలకు దోహదం చేస్తుంది. మన రోజువారీ పనులు చేసేందుకు శక్తిని అందిస్తుంది. మన భారతదేశంలో ఎన్నో హెల్తీ బ్రేక్‌ఫాస్ట్ ఆప్షన్స్ ఉన్నాయి. ఉదయం పూట మనం తీసుకునే ఆహారం పోషకాలతో నిండి ఉండాలని, మనల్ని ఎక్కువసేపు సంతృప్తిగా ఉంచేవి ఎంచుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. బరువు తగ్గడానికి మీకు సహాయపడే ఆరు ఆరోగ్యకరమైన బ్రేక్‌ఫాస్ట్ కాంబినేషన్స్ ఈ స్టోరీలో చూద్దాం.



ఓట్స్, పెరుగు, బెర్రీస్.. ఓట్స్‌లోని అధిక ఫైబర్, కాంప్లెక్స్ కార్బోహైడ్రేట్ కంటెంట్ కారణంగా, మీ కడుపు ఎక్కువసేపు నిండుగా ఉంటుంది. ఓట్స్ రక్తంలో చక్కెర స్థాయిలను కంట్రోల్‌లో ఉంచడానికి సహాయపడతాయి. ఇది బరువు తగ్గడాన్ని ప్రోత్సహిస్తుంది. పెరుగులోని ప్రోబయోటిక్స్ పేగు ఆరోగ్యానికి తోడ్పడతాయి. ఇది జీవక్రియను మెరుగుపరుస్తుంది. బెర్రీస్‌లో విటమిన్లు, యాంటీఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి శరీరానికి అవసరమైన పోషకాలను అందిస్తాయి. మీరు ఉదయం పూట ఓట్స్‌లో పెరుగు, బెర్రీస్ కలుపుకుని తింటే.. త్వరగా వెయిట్ లాస్ అవుతారు.



అటుకులు, మొలకలు.. అటుకుల్లో గ్లూకోజ్, క్యాలరీలు, కొవ్వుల్లాంటి బరువు పెంచే పదార్థాలు అసలు ఉండవు. కాబట్టి బరువు తగ్గాలనుకునే వారు వెంటనే దీనిని తమ ఆహారంలో చేర్చుకోవడం ఉత్తమం. అటుకలలో ఐరన్ పుష్కలంగా ఉంటుంది.. ఇది రక్తహీనత సమస్యలున్న వారికి ఇది మంచి ఆహారం. ఇందులో ఫైబర్ సమృద్ధిగా ఉండడంతో తేలికగా జీర్ణమవుతుంది. ఇందులోని ఎ, బి, సి, కె-విటమిన్లు, ప్రొటీన్లు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. మొలకల్లో విటమిన్లు, ప్రొటీన్లు సమృద్ధిగా ఉంటాయి. ఇది బరువు నియంత్రణలో సహాయపడుతుంది. అటుకులు, మొలకల కాంబినేషన్.. మీమ్మల్ని రోజంతా యాక్టివ్‌గా, నిండుగా ఉంచుతుంది. బరువు తగ్గాలనుకునేవారికి ఇది బెస్ట్

ఇడ్లీ, చట్నీ, సాంబార్..ఇడ్లీని ఆవిరిలో వండుతారు. దీనిలో కొవ్వు, క్యాలరీలు తక్కువగా ఉంటాయి. సాంబార్ పప్పు, రకరకాల కూరగాయలతో తయారు చేస్తారి. దీనిలో ప్రొటీన్, ఫైబర్, పోషకాలు మెండుగా ఉంటాయి. కొబ్బరి, వేరుశనగ వంటి చట్నీలలోనూ ప్రొటీన్, మంచి కొవ్వులు ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి మేలు చేయడంతో పాటు.. బరువును కంట్రోల్‌లో ఉంచుతాయి.

డాలియా, కూరగాయలు..డాలియాలో క్యాలరీలు తక్కువగా ఉంటాయి, ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను ప్రోత్సహిస్తుంది. దీన్ని ఇంకా హెల్తీగా మార్చడానికి కూరగాయలు ఎక్కువగా వేయండి. కూరగాయలలో మినరల్స్, విటమిన్లు మెండుగా ఉంటాయి. ఇది మిమ్మల్ని సంతృప్తికరంగా, ఆరోగ్యంగా ఉంచుతుంది. వీట్ బ్రెడ్, గుడ్డు..గుడ్డు పోషకాల నిలయం. ఇందులో మాంసకృత్తులు (ప్రోటీన్), అత్యవసరమైన 9 అమైనో ఆమ్లాలు, బి కాంప్లెక్స్ విటమిన్లు, డి విటమిన్, ఖనిజాలు దండిగా ఉంటాయి. హెూల్ వీట్‌బ్రెడ్ ఫైబర్, కాంప్లెక్స్ కార్బోహైడ్రేట్లను అందిస్తుంది. ఈ కాంబినేషన్‌లో ప్రొటీన్ అధికంగా ఉంటుంది. ఇది మిమ్మల్ని ఎక్కువసేపు నిండుగా ఉంచుతుంది. క్వినోవా ఉప్మా.. శరీరానికి కావాల్సిన తొమ్మిది రకాల అమైనో ఆమ్లాలు క్వినోవాలో ఉంటాయి. వీటితో పాటు ప్రొటీన్ పుష్కలంగా లభించే ఈ ధాన్యంలో.. మెగ్నీషియం, కాపర్ వంటి ఖనిజాలూ ఉంటాయి. ఇవి ఎముక ఆరోగ్యానికి, జీవక్రియల పనితీరును మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తాయి.

# ఈ ఆకులతో ప్యాక్ వేస్తే..



కాలంతో సంబంధం లేకుండా ప్రతీ సీజన్‌లో లభించే పండ్లలో జామకాయ ఒకటి. తక్కువ ఖర్చులో లభించే ఈ పండ్లతో ఆరోగ్యానికి ఎన్నో రకాల ప్రయోజనాలు ఉన్నాయి. శరీరంలో రోగనిరోధక శక్తిని పెండం, జీర్ణ వ్యవస్థకు మేలు చేయడం వంటి ఎన్నో లాభాలు ఉన్నాయి. జామ కాయలలోనే కాదు.. జామ ఆకులలోనూ పోషకాలు పుష్కలంగా ఉంటాయని నిపుణులు చెబుతున్నారు.



జామ ఆకులు.. సౌందర్య పోషణకూ సహాయపడతాయని నిపుణులు చెబుతున్నారు. వీటిలో యాంటీఆక్సిడెంట్, యాంటీ బాక్టీరియల్, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు మెండుగా ఉంటాయి. వీటితో పాటు పాలీఫెనాల్స్, కెరోటినాయిడ్లు, ఫ్లేవనాయిడ్స్, టానిన్ కెమికల్స్ ఉంటాయి. బ్యూటీ కేర్ జామ ఆకులు ఎలా యాడ్ చేసుకోవాలో ఈ స్టోరీలో చూద్దాం.

బ్లాక్‌హెడ్స్‌కు చెక్ పెడుతుంది..! బ్లాక్‌హెడ్స్ సమస్యకు జామాకులతో సులభంగా చెక్ పెట్టవచ్చు. దీనికోసం ఒక టేబుల్ స్పూన్ జామాకు పేస్ట్‌ని తీసుకోవాలి. దానికి అంతేమొత్తంలో కలబంద గుజ్జు, చిటికెడు పసుపుని కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి అప్లై చేసుకోవాలి. అలా 20 నిమిషాల పాటు ఉంచిన తర్వాత చల్లటి నీళ్లతో శుభ్రం చేసుకోవాలి. వారానికి మూడుసార్లు ఇలా చేస్తే బ్లాక్ హెడ్స్ దూరం అవుతాయి.

జిడ్డు చర్మం ఉంటే..జిడ్డు చర్మం ఉన్నవారు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటు ఉంటారు. మీరు జిడ్డు చర్మం కారణంగా బాధపడుతుంటే.. గుప్పెడు జామాకులను మెత్తగా నూరి, దానికి రెండు చెంచాల నిమ్మరసం కలిపి ముఖానికి ప్యాక్‌లా అప్లై చేయండి. దీన్ని అరగంట పాటు ఆరనిచ్చి చన్నీళ్లతో శుభ్రం చేసుకోవాలి. ఇలా తరచూ చేస్తే.. జిడ్డు పోయి.. తాజాగా ఉంటారు.?





మొటిమలను నివారిస్తాయి.. ఈ రోజుల్లో చాలామంది అమ్మాయిలు మొటిమల సమస్యతో బాధపడుతున్నారు. అలాంటి వారికి జామాకు చక్కటి పరిష్కారం చూపుతుంది. జామాకులో యాంటీసెప్టిక్ గుణాలు అధికంగా ఉంటాయి. అవి మొటిమలకు కారణమయ్యే బ్యాక్టీరియాని నశింపజేస్తాయి. దీనికోసం జామాకులతో చేసిన పేస్ట్‌ని మొటిమల దగ్గర అప్లై చేసుకోవాలి. ఇలా ప్రతిరోజూ క్రమం తప్పకుండా చేస్తే మంచి రిజల్ట్స్ ఉంటాయి.

స్కిన్ ఇరిటేషన్ ఉంటే.. కప్పు మరిగే నీటిలో గుప్పెడు జామాకులను వేసి పది నిమిషాలు ఉడికించాలి. ఈ నీటిని వడకట్టి చల్లారాక స్ప్రే బాటిల్‌లో నింపాలి. చర్మం ఇరిటేటింగ్‌గా ఉన్నప్పుడు దీన్ని కాస్త చల్లితే సరి. దీన్ని స్కిన్ ఇరిటేషన్ ఉన్నప్పుడు చల్లుకోండి.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం







## పెద్ది ఫస్ట్‌షాట్ ఆరోజే

'పెద్ది'గా బాక్సాఫీస్ ముందు ఆటాడేందుకు సిద్ధమవుతున్నారు కథానాయకుడు రామ్‌చరణ్. బుచ్చిబాబు సానా తెరకెక్కిస్తున్న ఈ పాన్ ఇండియా చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సంస్థలు సంయుక్తంగా సమర్పిస్తున్నాయి. జాన్వీ కపూర్ కథానాయిక. వెంకట సతీశ్ కిలారు నిర్మిస్తున్నారు. శివ రాజ్‌కుమార్, జగపతిబాబు, దివ్యేందు శర్మ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్ర తొలి గ్లింప్స్‌ను శ్రీరామ నవమి సందర్భంగా ఏప్రిల్ 6న 'పెద్ది ఫస్ట్‌షాట్' పేరుతో విడుదల చేయనున్నారు. ఈ విషయాన్ని ఉగాది సందర్భంగా ఆదివారం ప్రకటించారు.


## కమర్షియల్ ట్రెండ్‌ను సెట్ చేసింది

'తెలుగు చలన చిత్ర పరిశ్రమలో కమర్షియల్ ట్రెండ్‌ను సెట్ చేసిన చిత్రం 'ఆదిత్య 369'. ఒక కొత్త కాన్సెప్ట్‌తో ఆ చిత్రాన్ని చేయడం నాకు చాలా ఆనందం కలిగించింది. అందుకే ఇది ఈ సినిమా ప్రీ రిలీజ్ కార్యక్రమమే తప్ప రీ రిలీజ్ వేడుక అని భావించడం లేదు. త్వరలో ఈ చిత్రానికి సీక్వెల్ మొదలుపెట్టబోతున్నాం' అని నందమూరి బాలకృష్ణ అన్నారు. ఆయన కథానాయకుడిగా సింగీతం శ్రీనివాసరావు దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం ఏప్రిల్ 4న రీ రిలీజ్ అవుతోంది. ఈ సందర్భంగా ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో బాలకృష్ణ మాట్లాడుతూ 'నాన్నగారి స్ఫూర్తితో ఈ చిత్రంలో శ్రీకృష్ణదేవరాయలు పాత్ర చేశాను. ఈ సినిమా వెనుకున్న మూలస్తంభం ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం. ఆయనతో పాటు శివలెంక కృష్ణప్రసాద్, సింగీతం గార్లకు రుణపడి ఉంటాను' అన్నారు. 'ఈ సినిమా విజయంలో సింహభాగం బాలకృష్ణకే దక్కుతుంది. శ్రీకృష్ణ దేవరాయల పాత్రను అంత అద్భుతంగా పోషించగల నటుడు అప్పుడూ, ఇప్పుడూ బాలకృష్ణ తప్ప మరొకరు లేరు' అని సింగీతం శ్రీనివాసరావు తన వీడియో సందేశంలో ప్రశంసించారు. ఈ సినిమాను నిర్మించడం తనకు దక్కిన అదృష్టం అని శివలెంక కృష్ణప్రసాద్ చెప్పారు.

## బాధపెట్టాను... క్షమించండి



'ఎల్2: ఎంపురాన్' చిత్రంలోని కొన్ని సన్నివేశాలు వివాదాస్పదమైన నేపథ్యంలో కథానాయకుడు మోహన్‌లాల్ స్పందించారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా క్షమాపణలు చెప్పారు. 'రాజకీయం, సామాజిక అంశాలు కొన్ని 'ఎంపురాన్'లో భాగమయ్యాయి. అవి కొందరిని బాధించాయి. నా సినిమాలు ఏ రాజకీయ ఉద్యమాన్ని, భావజాలాన్ని, మతాన్ని కించపర్చకుండా చూడటం నటుడిగా నా బాధ్యత. అందుకే నా తరపున, చిత్రబృందం తరపున క్షమాపణలు చెబుతున్నా' అని అన్నారు. ఇదే అంశంపై చిత్ర నిర్మాత గోకులం గోపాలన్ మాట్లాడుతూ 'సినిమాలో చూపించిన ఏదైనా సన్నివేశం లేదా సంభాషణలు ప్రేక్షకుల మనోభావాలను దెబ్బతీసేలా ఉంటే వాటిని వెంటనే తొలగించాలని దర్శకుడు పృథ్వీరాజ్ సుకుమారన్‌కు చెప్పా. ఇప్పటికే కొన్ని పదాలను మ్యూట్ చేశాం' అని అన్నారు. కాగా, కేరళ సీఎం పినరయి విజయన్ కుటుంబంతో కలిసి 'ఎంపురాన్' చిత్రాన్ని చూశారు. ఈ సందర్భంగా ఆయన చిత్రబృందానికి మద్దతు పలికారు.



## ధర్మం కోసం యుద్ధం

పవన్ కల్యాణ్ కథానాయకుడిగా చారిత్రక నేపథ్యంలో కాల్పనిక గాథగా తెరకెక్కుతోన్న చిత్రం 'హరిహర వీరమల్లు'. ఇందులో పవన్ కల్యాణ్ పోరాట యోధుడిగా అలరించనున్నారు. ఉగాది సందర్భంగా చిత్రబృందం పవన్ కల్యాణ్ కొత్త లుక్‌ను విడుదల చేసింది. ఎరుపు రంగు దుస్తులు ధరించి, ఓ చేతిలో పిడిబాకు, మరో చేతిలో చిన్న కడియం పట్టుకొని పవన్ కల్యాణ్ స్టైలిష్ లుక్‌లో కనిపించారు. 'ధర్మం కోసం యుద్ధం. హరిహర వీరమల్లు సాహస గాథను చూసేందుకు సిద్ధంగా ఉండండి' అని ఈ సందర్భంగా మేకర్స్ పేర్కొన్నారు. ఈ చిత్రంలో నిధి అగర్వాల్ కథానాయిక. జ్యోతికృష్ణ దర్శకత్వంలో ఎ. దయాకర్‌రావు నిర్మిస్తున్నారు. ఏఎం రత్నం సమర్పిస్తున్నారు. ఎం.ఎం కీరవాణి సంగీతం అందిస్తున్నారు. 'హరిహర వీరమల్లు' రెండు భాగాలుగా తెరకెక్కుతోంది. మే 9న తొలిభాగం ప్రేక్షకుల ముందుకు రానుంది.




## కొత్త చిత్రానికి క్లాప్ కొట్టేశారు

కథానాయకుడు చిరంజీవి నటిస్తున్న 157వ సినిమా ఉగాది సందర్భంగా శ్రీకారం చుట్టుకుంది. 'సంక్రాంతికి వస్తున్నాం' విజయం తర్వాత అనిల్ రావిపూడి తెరకెక్కిస్తున్న చిత్రమిది. సాహు గారపాటి, సుస్మిత కొణిదెల సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఇది ఆదివారం హైదరాబాద్‌లో పూజా కార్యక్రమాలతో లాంఛనంగా మొదలైంది. ముహూర్తపు సన్నివేశానికి హీరో వెంకటేశ్ క్లాప్ కొట్టగా.. నిర్మాత అల్లు అరవింద్ కెమెరా స్విచ్చాన్ చేశారు. దర్శకుడు రాఘవేంద్రరావు గౌరవ దర్శకత్వం వహించారు. నిర్మాతలు దిల్‌రాజు, శిరీష్ చిత్రబృందానికి స్క్రిప్ట్ అందించారు. అశ్విని దత్, విజయేంద్ర ప్రసాద్, కేఎస్ రామారావు, సురేశ్ బాబు, వశిష్ఠ, శ్రీకాంత్ ఓదెల, బాబీ, వంశీ పైడిపల్లి, నవీన్ ఎర్నేని, రవిశంకర్ తదితరులు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. వినోదంతో పాటు బలమైన భావోద్వేగాలతో నిండిన యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రం ముస్తాబు కానుంది. ఇందులో చిరంజీవి తన సొంత పేరైన శివ శంకర్ వరప్రసాద్ అనే పాత్రలో సందడి చేయనున్నారు. జూన్ నుంచి చిత్రీకరణ ప్రారంభయ్యే అవకాశముంది. వచ్చే ఏడాది సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమాకి సంగీతం: భీమ్స్ సిసిరోలియో, కూర్పు: తమ్మిరాజు, ప్రొడక్షన్ డిజైనర్: ఏఎస్ ప్రకాశ్, ఛాయాగ్రహణం: సమీర్ రెడ్డి.

## వెండితెరపైకి 'జగ్గారెడ్డి'



ప్రముఖ రాజకీయ నాయకుడు జగ్గారెడ్డి నటుడిగా వెండితెరపై అడుగు పెట్టేందుకు సిద్ధమయ్యారు. తొలి ప్రయత్నంగా తన జీవిత కథనే సినిమాగా తీస్తున్నట్లు ప్రకటించారు. 'జగ్గారెడ్డి' పేరుతో రూపొందనున్న ఈ చిత్రానికి వడ్డి రామానుజం దర్శకత్వం వహించనున్నారు. జయలక్ష్మీ రెడ్డి నిర్మిస్తున్నారు. ఉగాది సందర్భంగా ఈ చిత్ర గ్లింప్స్‌ను విడుదల చేయడంతో పాటు హైదరాబాద్‌లో ఈ సినిమా ఆఫీస్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ.. "విద్యార్థి నాయకుడిగా మొదలైన నా ప్రయాణం.. రాష్ట్ర నాయకుడి వరకు వచ్చిందంటే అందులో చాలా మలుపులున్నాయి. కుట్రలు, కుతంత్రాలు, హత్యా ప్రయత్నాలు దాటుకుని ఇంత వరకు చేరిన నా ప్రయాణం ఈ కథలో కనిపిస్తుంది" అన్నారు. "ఈ సినిమాలో జగ్గారెడ్డి పాత్రతో పాటు మంచి ప్రేమకథ కూడా ఉంటుంది. ప్రస్తుతం పూర్వ నిర్మాణ పనులు జరుగుతున్నాయి. త్వరలో చిత్రీకరణ మొదలవుతుంది" అన్నారు దర్శకుడు రామానుజం. నిర్మాత జయలక్ష్మీ రెడ్డి మాట్లాడుతూ.. "మా నాన్న జగ్గారెడ్డి జీవిత కథతో తెరకెక్కుతున్న ఈ సినిమా తప్పకుండా అందరికీ నచ్చేలా ఉంటుంద"న్నారు.



## ఆ సమయంలో అవకాశాల కోసం ఎదురుచూశా!

మాతృభూమి కోరుకునే స్వేచ్ఛ కోసం అందాన్ని ఆయుధంగా ఉపయోగించుకునే కళ కూడా ఈ బిబ్బోజాన్‌కి తెలుసంటూ గతేడాది 'హీరామండీ' వెబ్‌సిరీస్‌తో సినీప్రియుల్ని ఆకర్షించింది అందాల తార అదితీ రావ్ హైదరీ. ప్రముఖ దర్శకనిర్మాత సంజయ్ లీలా భన్సాలీ రూపొందించిన ఈ సిరీస్‌తో ఎన్నో ప్రశంసలు దక్కించుకున్నప్పటికీ.. అవకాశాల్ని మాత్రం అందుకోలేపోయాని అంటోందామె. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న అదితి మాట్లాడుతూ.. "హీరామండీ'లో నా నటనకు, డ్యాన్స్‌కు ఎంతో మంది ఫిదా అయ్యారు. విమర్శకుల నుంచి కూడా ప్రశంసలు అందుకున్నా. కానీ నేను ఆశించిన పాత్రలు, అవకాశాలు రాలేదు. ఆ సమయంలో ఉత్తేజకరమైన కథల కోసం ఎదురుచూడాల్సి వచ్చింది. ఆ ఖాళీ సమయంలోనే పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్నా" అని చెప్పుకొచ్చింది. ప్రస్తుతం ఆమె అగ్రకథానాయకుడు చిరంజీవితో కలిసి ఓ సినిమా కోసం జోడీ కట్టినట్లు తెలుస్తోంది.

## 1960.. ఉత్తర తెలంగాణ – మహారాష్ట్ర సరిహద్దుల్లో!




కథానాయకుడు శర్వానంద్.. దర్శకుడు సంపత్ నంది కలయికలో ఓ పాన్ ఇండియా చిత్రం రూపొందనుంది. దీన్ని కేకే రాధామోహన్ నిర్మిస్తున్నారు. ఈ సినిమా చిత్రీకరణ ఏప్రిల్ నుంచి ప్రారంభం కానున్నట్లు ప్రకటించారు. 1960ల చివర్లో ఉత్తర తెలంగాణ – మహారాష్ట్ర సరిహద్దుల్లో సెట్ చేసిన పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా ఈ చిత్రం రూపొందనుంది. ఈ కథాంశానికి తగ్గట్లుగా ఇందులో శర్వా అప్పటి స్టైల్‌లో విభిన్నమైన బోల్డ్ హెయిర్‌స్టో లుక్‌తో అందర్నీ ఆశ్చర్యపరచనున్నారు. దీనికోసం చిత్ర బృందం ప్రముఖ బాలీవుడ్ స్టైలిష్టులు ఆలిమ్ హాకిమ్, పట్టణం రషీద్‌లను రంగంలోకి దించింది. ఇక ఈ సినిమాకి భీమ్స్ సిసిరోలియో సంగీత దర్శకుడిగా, సౌందర్ రాజన్ ఛాయాగ్రాహకుడిగా వ్యవహరించనున్నారు.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,